# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 187 | గురువారం 28–11–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in


# రైతు భరోసాపై కసరత్తు

- రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులపై డిప్యూటీ సీఎం కీలక ప్రకటన!
- రైతు భరోసాపై కసరత్తు జరుగుతోంది
- ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా త్వరలో విధివిధానాలు
- త్వరలో వారికి రేషన్ కార్డులు
- మీడియా చిట్-చాట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

ఈమధ్య కాలంలో జరిగిన ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మెజారిటీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేరళలో, జార్ఖండ్ మంచి మెజారిటీ... మహారాష్ట్రలో కూడా పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందన్నారు. కేరళ వయనాడ్‌లో అత్యధిక మెజారిటీతో ప్రియాంక గాంధీ గెలిచారన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా చిట్ చాట్‌లో మాట్లాడారు. దేశంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూడాలని అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కాబట్టి దేశవ్యాప్తంగా పార్లమెంట్ స్థానాల్లో మంచి మెజారిటీతో గెలిపించుకుంటున్నారన్నారు. స్థానిక ఎన్నికలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని.. త్వరలో సీఎం రేవంత్.. పీసీసీ అధ్యక్షుడు భేటీ అవుతారని చెప్పారు. ప్రతినెల ఆర్టీసీకి 400 కోట్ల రూపాయలు ప్రభుత్వం కడుతోందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గ్యాస్ రూ.500కే ఇస్తున్నామని చెప్పారు. రైతు భరోసాపై కసరత్తు జరుగుతోందని... ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా త్వరలో విధివిధానాలు ప్రిపేర్ అవుతున్నాయన్నారు.

2 లక్షల లోపల ఆదాయం ఉన్నవాళ్లకు త్వరలో రేషన్ కార్డులు ఇవ్వనున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఇన్నాళ్లు రేషన్ కార్డులు ఇవ్వకుండా ఇంట్లో పడుకుని ఇప్పుడు దానిపై కొందరు హడావుడి చేస్తున్నారని మండిపడ్డారు. అసలు చిత్తశుద్ధి లేకుండా ఇన్నాళ్లు పాలించి... ఇప్పుడు హడావుడి చేస్తున్నారన్నారు. 2లక్షలు రూపాయల రుణమాఫీ చేసి చేస్తామని చెప్పి దాన్ని అలాగే వదిలేసి... రైతులను ఇబ్బంది పెట్టారన్నారు. మేము అధికారంలోకి రాగానే... 18 వేల కోట్ల రూపాయలు మూడు నెలల్లో ఇచ్చామన్నారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో అందరికీ అన్ని అవకాశాలు సమానంగా ఇవ్వాలని.. కులగణన చేసి రిజర్వేషన్ అందేలా

మిగతా 2లో



# తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు..

- ప్రధాని మోడీని కలిసిన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు
- రాష్ట్రంలో బీజేపీ ఉనికి వేగంగా విస్తరిస్తోందన్న ప్రధాని మోడీ
- ఆశతో బీజేపీ వైపు చూస్తున్నారన్న ప్రధాని

**తెలంగాణ ముచ్చట్లు, న్యూఢిల్లీ :**

తెలంగాణ బీజేపీ పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు ఇవాళ ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు తెలంగాణలో ఎలా అమలు జరుగుతున్నాయనే దానిపై ప్రధాని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర పథకాలను సమగ్రంగా అమలు చేసేందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు పని చెయ్యాలని దిశా నిర్దేశం చేశారు. సమావేశం అనంతరం ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తెలంగాణ బీజేపీ శాసనసభ్యులతో, ఎంపీలతో చాలా మంచి సమావేశం జరిగిందని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఉనికి వేగంగా విస్తరిస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌తో విసిగిపోయారని.. అంతేకాక బీఆర్ఎస్ దుష్టపాలన వల్ల కలిగిన భయంకరమైన జ్ఞాపకాలతో ఉన్నారని ప్రధాని అన్నారు. తెలంగాణ ప్రజలు ఆశతో బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భాజపా తన స్వరాన్ని గట్టిగా వినిపిస్తూనే ఉంటుందన్నారు. మా కార్యకర్తలు మా అభివృద్ధి ఎజెండాను వివరిస్తూనే ఉంటారని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

# సింగూరు, మంజీరాలకు గోదావరి జలాలు

- మహానగరానికి మంచినీటితో పాటు సేద్యంలోకి కొత్త ఆయకట్టు
- అదే తరహాలో నిజాంసాగర్‌కు గోదావరి జలాలు
- సింగూరు ప్రాజెక్ట్‌లో పూడిక తీతకు సన్నద్ధం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**



జలసౌధలో ఉమ్మడి మెదక్ జిల్లా నీటిపారుదల ప్రాజెక్ట్‌లు, ఎత్తిపోతల పథకాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. సింగూరు, మంజీరాలకు గోదావరి జలాలు రానున్నాయని.. మహానగరానికి మంచినీటితో పాటు సేద్యంలోకి కొత్త ఆయకట్టు రానుందన్నారు. అదే తరహాలో నిజాంసాగర్‌కు గోదావరి జలాలు వస్తాయన్నారు. సింగూరు ప్రాజెక్ట్‌లో పూడిక తీతకు సన్నద్ధంగా ఉన్నట్లు.. తద్వారా నీటి సామర్థ్యం పెంపుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పూడిక తీతతో మహానగరానికి మంచినీటి సమస్యలు తీరనున్నాయన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పూడిక తీతకు నిర్ణయం తీసుకున్నామన్నారు.కాలువల లైనింగ్‌కు టెండర్ల ప్రక్రియ మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. బసమేశ్వర, సంఘమేశ్వర, ఎత్తిపోతల పథకాలు సత్వరమే పూర్తికి ఆదేశాలు జారీ చేశారు. పెద్దారెడ్డిపల్లి ఎత్తిపోతల పథకానికి ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలన్నారు. అర్ధాంతరంగా ఆగిపోయిన ప్యాకేజీ 19ఏ పనులు పునరుద్ధరణకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్యాకేజీలు 17,18,19 పనులను వేగవంతం చెయ్యాలన్నారు. 38 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు మరమ్మతులు చేస్తామన్నారు. నల్లవాగు మీడియం ప్రాజెక్ట్ కెనాల్‌కు మరమ్మతులు చేపడతామన్నారు. కారముంగి ఎత్తిపోతల పథకానికి గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు.



# తెలంగాణకు తుపాను ముప్పు..

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారిందని భారత వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. నేడు వాయుగుండం తుపానుగా ఏర్పడబోతుందని హెచ్చరికలు జారీ చేశారు. ఈ తుపానుకు 'ఫెంగల్' తుపానుగా నామకరణం చేశారు. ఇప్పటికే ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వాతావరణం మారిపోయిందని చెప్పారు. ఉత్తర వాయువ్య దిశగా గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతూ నేడు తుపానుగా మారుతుందని


మిగతా 2లో



# అదానీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?

- అదానీ జైల్లో ఉండాలన్న రాహుల్ గాంధీ
- కేంద్రంలోని కొందరు పెద్దలు అదానీని కాపాడుతున్నారని విమర్శ
- లంచాల ఆరోపణలను అదానీ ఒప్పుకోరని వ్యాఖ్య

మిగతా 2లో



02

# హైదరాబాద్ నార్సింగ్ లో దారుణం..

- నార్సింగ్ లో దారుణం.. 9వ అంతస్తుపై నుంచి కిందపడి యువతి మృతి..
- మై హోమ్ భుజ తొమ్మిదవ అంతస్తు పై నుండి కింద పడి యువతి..
- మృతి చెందిన యువతి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అశ్విత సింగ్

# ఎంపీగా ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారు..

- గురువారం పార్లమెంట్‌లో ఎంపీగా ప్రియాంక ప్రమాణస్వీకారం
- వయనాడ్‌లో గెలిచిన రవీంద్ర వసంతరావు చవాన్ కూడా ప్రమాణం



**తెలంగాణ ముచ్చట్లు, న్యూఢిల్లీ :**

కాంగ్రెస్ అగ్ర నేత ప్రియాంకాగాంధీ వయనాడ్ లోక్‌సభ బైపోల్‌లో ఘన విజయం సాధించారు. దాదాపు 4 లక్షలకు పైగా ఓట్లతో గెలుపొందారు. సోదరుడు రాహుల్ గాంధీ కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయి. తొలి ప్రయత్నంలోనే భారీ విజయాన్ని అందుకున్నారు. ఇక నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో రవీంద్ర వసంతరావు చవాన్ గెలిచారు. కేవలం 1,457 ఓట్ల తేడాతో గెలిచారు. గురువారం ప్రియాంక. వసంతరావు పార్లమెంట్‌లో ఎంపీలుగా ప్రమాణం చేయనున్నారు. దీంతో తొలిసారి ప్రియాంక పార్లమెంట్‌లో అడుగుపెట్టబోతున్నారు.

2024 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ రాయ్‌బరేలీ, వయనాడ్ నుంచి భారీ విజయంతో గెలుపొందారు. అయితే రాహుల్.. రాయ్‌బరేలీ స్థానాన్ని ఉంచుకుని.. వయనాడ్ స్థానాన్ని వదిలేశారు. దీంతో అక్కడ బైపోల్ అనివార్యమైంది. ఇక ఆ స్థానం నుంచి ప్రియాంక రంగంలోకి ఘన విజయాన్ని అందుకున్నారు. ఇక వయనాడ్‌లో బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ మూడో స్థానంలో నిలిచారు.ప్రియాంక గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం మాత్రమే నిర్వహించే వారు. పార్టీ గెలుపు కోసం ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



# సంక్షోభంలో గురుకుల, పాఠశాల విద్య

- 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మరణం. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేడు.
- ముఖ్యమంత్రికి ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోతలేదు.
- విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదు.
- గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీ

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుసగా కొనసాగుతున్న మరణాలు విషాద సంఘటనల నేపథ్యంలో, ఆయా విద్యాసంస్థల్లో నెలకొన్న పరిస్థితులను తెలుసుకునేందుకు పార్టీ తరపున గురుకుల బాట పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఈనెల 30 తేదీ నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న గురుకుల విద్యా సంస్థల తో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలను కాలేజీలను పరిశీలిస్తారన్నారు. ఈ గురుకుల బాట కార్యక్రమానికి ఎంఎల్ఏ, ఎమ్మెల్సీ, ఎంపీ, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, విద్యార్థి విభాగం నాయకులకు సహకారం అందించాలని కేటీఆర్ సూచించారు. బాలికల విద్యాసంస్థల్లో పార్టీ తరపున విద్యార్థి విభాగం మహిళా నాయకులు, పార్టీ మహిళా నాయకులు సందర్శిస్తారని కేటీఆర్ తెలిపారు. జడ్పీ చైర్మన్లు ఎంపీపీలు, ఎంపీటీసీలు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మహిళా సీనియర్ నాయకులు గురుకుల విద్యాసంస్థలను సందర్శించి బాలిక సమస్యలను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని చెప్పారు.గురుకులాల్లో విద్యార్థులు మరణించడం, విషాహారం కారణంగా విద్యార్థులు హాస్పిటల్

మిగతా 2లో



# అన్నదాతల పోరాటం ఫలప్రదం దిలావర్‌పూర్‌లో అంతా ప్రశాంతం

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

దిలావర్‌పూర్‌లో అర్ధరాత్రి ఆందోళనను విరమించిన రైతులు రైతుల ఆందోళన విరమణతో హైవేపై కొనసాగుతున్న వాహనాల రాకపోకలు దిలావర్‌పూర్‌లో కలెక్టర్ స్పందనతో ఆందోళన విరమించిన రైతులుతీవ్ర ఉద్రిక్తతలు అరెస్టులు రాళ్లు రువ్వటం, భయంతో పోలీసులు పరుగు తీయటం ఆందోళనతో దద్దరిల్లిన 61 నంబర్ జాతీయ రహదారి వెరసి రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన నిర్మల్ జిల్లా దిలావర్పూర్‌గుండంపెల్లి గ్రామాల మధ్య ఏర్పాటు చేయనున్న ఇథనాల్ పరిశ్రమను రద్దుకోసం బాధిత ప్రజలు చేస్తున్న పోరాటం బుధవారం రాత్రి ఫలప్రదమైంది.

నిర్మల్ జిల్లా దిలవార్ పూర్ మండలంలో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమ రద్దుకు రాజకీయాలకు తావీయకుండా రెండు రోజులుగా జరిగిన ఆందోళనకు మహిళలే ముందు నిలిచారు. పిల్లా, పాపలతో కలిసి ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటలవరకు చావో, రేవో అన్నట్లు పురుగుమందు డబ్బాలతో రోడ్డుమీద బైఠాయించి నిరసనలో పాల్గొన్నారు. వంటవార్పు చేశారు. అంతకుముందు దిలావర్పూర్ గుండంపెల్లి గ్రామశివారులో భారీగా మోహరించిన పోలీసు బలగాల మధ్య కొంతమంది పోలీసులు ముందస్తు అరెస్టు చేయటం తీవ్ర ఉద్రిక్తలకు దారితీసింది.విషయం తెలిసి భారీ సంఖ్యలో మహిళలు దిలావర్పూర్ పోలీసు స్టేషన్ ముందు, ఆతర్వాత నిర్మల్‌బైంసా 61 జాతీయ రహదారి పై బైఠాయించటానికి బయలుదేరగా పోలీసులు అడ్డుకునేందుకు యత్నించారు. ప్రతిఘటించే క్రమంలో ఓ దశలో ఆందోళనకారులు రాళ్లు రువ్వగా పోలీసులు భయంతో పరుగుతీశారు. నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్రెడ్డి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరిరావుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు..రైతులతో కలెక్టర్ , ఎస్పీ చర్చలు : రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిళ బుధవారం చర్చలకు ఆహ్వానించటం ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. నిర్మల్ కలెక్టరేట్లో అధికారులు, రైతుల మధ్య గంటన్నరపాటు మూడు ప్రధాన డిమాండ్లపై చర్చ జరిగింది. ఒకటి భేషరతుగా ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలి. రెండోది ఏడాదిన్నర కాలంగా వివిధ కారణాలతో రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయటం, మూడోది ఆందోళనకు మద్దతు ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగులపై విధించిన సస్పెన్షన్లను వెనక్తి తీసుకోవాలని రైతులు డిమాండ్ చేయగా అధికారుల నుంచి సానుకూలత వచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం పరిశ్రమ దగ్గర పనులను ఆపివేయించాలని పేర్కొన్నరైతులు ఒకవేళ ప్రభుత్వం మాటతప్పితే మళ్లీ ఉద్యమం చేయటానికి వెకకాడబోమని స్పష్టం చేశారు.పరిశ్రమ దగ్గర జరిగే పనులను ఆపివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేయటంతో రైతులు ఆందోళనను విరమించినట్లు కలెక్టరేట్లో అంగీకారం కుదరింది . అనంతరం రైతు ప్రతినిధులు దిలావర్పూర్ వద్ద జాతీయ రహదారిపై బైరాయించిన ఆందోళన కారుల వద్దకు వచ్చారు. అధికారులతో జరిగిన చర్చలు సారాంశం వివరించి ఆందోళనను విరమించారు. టపాసులు పేల్చి ఆనందం పంచుకున్నారు. ఎస్పీ జానకి షర్మిల దిలావర్పూర్ వచ్చి మహిళలతో ఆనందం పంచుకున్నారు. రాష్ట్రమంత్రి సీతక్కతో ఫోన్లో మట్లాడించారు. కేసులు ఎత్తివేత విషయంలోనూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.



# హైదరాబాద్ వాహనదారులకు షాక్.. రోడ్లపై అలా హారన్ కొడితే జైలుకే!

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

హైదరాబాద్ వాహనదారులకు ఒక ముఖ్యమైన విషయాన్ని హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు. వాహనదారుల విషయంలో కఠిన నిర్ణయం తీసుకున్న పోలీసులు ఇకపై రోడ్లపై వాహనదారులు ఎలా పడితే అలా ప్రయాణం చేసినా, అనవసరంగా హారన్ మోగించినా, రోడ్లపై రయ్యిన దూసుకుపోయినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు.

ఇష్టారాజ్యంగా రోడ్లను ఆక్రమించినా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకుండా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తున్నారు.హైదరాబాద్ ట్రాఫిక్ పై కమీషనర్ సీవీ ఆనంద్ హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సి వి ఆనంద్ హైదరాబాద్ లో ట్రాఫిక్ నియంత్రణకు నగరవాసులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అనేక నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరంలో వాహనాల సంఖ్య 85 లక్షలకు చేరుకుందని వాటి కోసం రోడ్ల విస్తరణ చేసినా, ఫ్లై ఓవర్లను నిర్మించిన కూడా ట్రాఫిక్ తగ్గడం లేదన్నారు. వాహనాలు పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పుట్ పాత్ లను ఆక్రమించి మాఫియాలా.. ట్రాఫిక్ ఇబ్బంది హైదరాబాద్ నగరంలో చాలా వరకు పుట్ పాత్ లు ఆక్రమణకు గురయ్యాయని, చిరు వ్యాపారులు తోపుడుబండ్లు పెట్టుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారని, అయితే వీటి కారణంగా ట్రాఫిక్ కి కొంత ఇబ్బంది కలుగుతుందన్నారు. జిహెచ్ఎంసి నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా పుట్ పాత్ లను ఆక్రమించి హైదరాబాద్ నగరంలో ఇది ఒక మాఫియాలా తయారైందని నగర కమిషనర్ సివి ఆనంద్ పేర్కొన్నారు. పుట్ పాత్ లపై దుకాణాలు పెట్టవద్దు దీంతో వివిపి ల రాకపోకలకు కూడా పెద్ద సమస్యగా మారుతుందని ఆయన తెలిపారు. పుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు చేసే వారిని ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు. నిన్న హైదరాబాద్ లోని పలు ప్రాంతాలలో ఆపరేషన్ రోప్ కార్యక్రమాన్ని చేపట్టి పుట్ పాత్ లను ఆక్రమించిన దుకాణాలను, తోపుడుబండ్లను తొలగించారు. పుట్ పాత్ లపైన ఎవరు దుకాణాలు నిర్వహించవద్దని ఆయన సూచించారు. సైరన్ హారన్ ల వినియోగంపై కఠిన చర్యలు ఇక ఇదే సమయంలో హైదరాబాద్లో చాలామంది అనవసరంగా సైరన్ హారన్ మోగిస్తున్నారని, హారన్ ఉపయోగించడం పైన హైకోర్టు, సుప్రీంకోర్టుల నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎవరూ అనవసరంగా హారన్ మోగించకూడదని సూచించారు. ఎవరైతే అనవసరంగా హారన్ మోగిస్తారో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కేసులు పెట్టి జైలుకు పంపుతామన్నారు. సైరన్ హారన్ లు ఉపయోగించకూడదు సైరన్ హారన్ ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ఇప్పటికే చాలా వాటిని సీజ్ చేశామని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్, పోలీస్, అగ్నిమాపక శాఖ మాత్రమే వాటిని మోగిస్తుందని, మిగతా ఎవరు వాటిని వినియోగించడానికి వీలులేదని ఆయన స్పష్టం చేశారు.

# రైతు భరోసాపై కసరత్తు

**మొదటి పేజీ తరువాయి**

చూస్తున్నామన్నారు. కులగణనా పూర్తి అయ్యాక--- చర్చ పెడుతామని.. ఎంత శాతం అనేది క్లారిటీ వస్తుందన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్టు.. ఇక్కడ రిజల్ట్స్ చూసి దేశ వ్యాప్తంగా అమలుకు డిమాండ్ చేస్తామన్నారు.తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కేటీఆర్ గత కొన్నిరోజులుగా ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ముఖ్యమంత్రి, ప్రభుత్వంపైనా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గేట్లు అన్ని బార్లా తెరిచి భావప్రకటన స్వేచ్ఛను ఇచ్చి--- అందరూ మాట్లాడే స్వేచ్ఛ ఇచ్చామన్నారు. ఇంటికి ఒక ఉద్యోగం అన్నారు.. మూడు ఎకరాల భూమి ఇస్తామన్నారు--- వాళ్ళు ఏమి చెయ్యకుండా ఇపుడు అన్ని మాట్లాడితే ఎలా అంటూ ప్రశ్నించారు. ఇప్పటివరకు 57 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. కనీసం గ్రూప్ వన్ ఎగ్జామ్ కండక్ట్ చేయలేకపోయారు.. అప్పుల బారిన పడేయడం తప్పా మీరు ఏమి చెయ్యలేదని విమర్శించారు. విద్యార్థుల చదువుల అంశంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందన్నారు. ఫుడ్ పాయిజనింగ్ అనేది దురదృష్టవశాత్తూ జరిగిందన్నారు. ఇప్పటికే హైజీనిక్ ఫుడ్, న్యూట్రీషియన్ ఫుడ్స్ అందించాలని ఆదేశించామన్నారు. కేటీఆర్ మైండ్ సెట్ అర్థం



అవుతుంది.. ఇంకా బూర్జువా, భూస్వామ్య వ్యవస్థ లక్షణాలు పోలేదన్నారు.ఐఏఎస్ అధికారులు అంటే రెస్పెక్ట్ లేదని మండిపడ్డారు. సంస్కారం లేకుండా ఇలాంటి మాటలు మాట్లాడ్డం సరైంది కాదన్నారు. ఝార్ఖండ్ ప్రజల విజయం--- అక్కడ ప్రజలు సమిష్టిగా ఇచ్చిన విజయమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.ఉమ్మడిగా పోటీ చేయడం.. మంచి గెలుపును ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ వాళ్ల లాగానే మేము ఉన్నామని అనుకుంటున్నారన్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి మంత్రి పనీ మంతులే---ఏ శాఖ ఆ శాఖ పనిచేసుకుంటున్నారన్నారు. రాజకీయాల్లో అనేక సంవత్సరాలు పనిచేసిన నేతలు--- కొత్తగా జాయిన్ అయినా వారికి ఇక్కడ చాలా కాలంగా ఉన్నవారికి కలిసిపోవడానికి కొంత టైం పడుతుందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ టచ్‌లో ఉన్నారన్నారు. కేటీఆర్ , బీఆర్ఎస్ భ్రమల్లో బతుకుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో తొలగించడం ఎవ్వరి తరం కాదన్నారు. ప్రభుత్వం స్టడీ చేస్తుంది.. నిర్ణయం తీసుకుంటుందన్నారు. మహబూబ్ నగర్‌లో 30న రైతు సభ నిర్వహించబోతున్నామని తెలిపారు.

దేశవ్యాప్తంగా విభిన్న సంస్కృతులు, ఆచారాలు ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. రీజినల్ రింగ్ రోడ్, మూసీ ప్రక్షాళన, ఇండస్ట్రియల్ క్లస్టర్స్, మిడిల్ క్లాస్ వారికి ఇల్లు విషయంలో కూడా మంచి ప్లానింగ్‌తో ముందుకు వెళ్తున్నామన్నారు. కూకట్పల్లి హౌసింగ్ బోర్డు, HIG, LIG, MIG--- మేము పక్కా ప్రణాళికలతో ఉన్నామన్నారు. AI లాంటి టెక్నాలజీతో.. అభివృద్ధి తో ముందుకు వెళ్లేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అద్భుతమైన ఆలోచనలు.. ప్రణాళికలతో---అభివృద్ధి---సంక్షేమం--- వైపు మేము అడుగులు వేస్తున్నామని స్పష్టం చేశారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. పార్టీ అధినాయకత్వం--- సూచనల మేరకు వారి నిర్ణయం మేరకు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందన్నారు.



# సంక్షోభంలో గురుకుల, పాఠశాల విద్య

**మొదటి పేజీ తరువాయి**

పాలవుతున్న ఘటనలపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాలనను గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులకు చావులకు ఈ ముఖ్యమంత్రే కారణమవుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్ర వ్యాప్తంగా 48 విద్యార్థులు మరణించడం బాధాకరమన్నారు. విద్యాసంస్థల్లో ఉన్న దుర్భరమైన పరిస్థితులను తట్టుకోలేక 23 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని...8 మంది అనుమానాస్పదంగా మృతి చెందారన్నారు. నలుగురు విషాహారం తిని...మరో 13 మంది ఆనారోగ్యంతో చనిపోయారన్నారు. అంతేకాకుండా గత ఏడాది కాలంలో 38 సార్లు ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని చెప్పారు.

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అధ్యయన కమిటీ..**

గురుకుల విద్యాసంస్థల నిర్వహణలో అపారమైన అనుభవమున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో కమిటీని వేస్తున్నట్లు కేటీఆర్ చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సహా సభ్యులుగా డాక్టర్ ఆంజనేయులు గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజారామ్ యాదవ్, వాసుదేవ రెడ్డి ఉంటారన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి విద్యా సంస్థల నిర్వహణ, అక్కడి సమస్యలపై సమగ్ర అవగాహన ఉందని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు. ఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగే గురుకుల బాటలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాసంస్థలతో పాటు కస్తూర్బా కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ కాలేజీలను సందర్శించనున్నారు. అక్కడ నెలకొన్న పరిస్థితులను అధ్యయనం చేయనున్నారు. కమిటీ ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7 వ తారీఖు వరకు రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలను సందర్శించి అక్కడి స్థితిగతులు, సౌకర్యాలను, పరిస్థితులను తెలుసుకోనుంది. విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఎదుర్కొంటోన్న సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయనుంది.



# అదానీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?

- **అదానీ జైల్లో ఉండాలన్న రాహుల్ గాంధీ**
- **కేంద్రంలోని కొందరు పెద్దలు అదానీని కాపాడుతున్నారని విమర్శ**
- **లంచాల ఆరోపణలను అదానీ ఒప్పుకోరని వ్యాఖ్య**

**తెలంగాణ ముచ్చట్లు, న్యూఢిల్లీ :**

సోలార్ విద్యుత్ కాంట్రాక్టుల కోసం దేశంలోని వివిధ రాజకీయ నాయకులు, అధికారులకు అదానీ గ్రూప్ రూ. 2,200 కోట్ల లంచం ఇచ్చిందనే అభియోగాలు కలకలం రేపుతున్నాయి. పార్లమెంట్ ఉభయ సభలను కూడా అదానీ అంశం కుదిపేస్తోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్ సభలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని కొందరు పెద్దలు అదానీని కాపాడుతున్నారని... అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. చిన్న విషయాలకే వందలాది మందిని అరెస్ట్ చేస్తున్నారని... అదానీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. అదానీ జైల్లో ఉండాలని అన్నారు. తనపై వచ్చిన లంచాల ఆరోపణలను అదానీ ముమ్మాటికీ ఒప్పుకోరని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ మహేశ్ జెఠ్మలానీ మాట్లాడుతూ... రాజకీయ లబ్ధి కోసం అదానీ వ్యవహారాన్ని కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. అమెరికా న్యాయస్థానంలో వచ్చిన ఆరోపణలను గుడ్డిగా అనుసరించడం సరికాదని అన్నారు.

# హైదరాబాద్ నార్సింగ్‌లో దారుణం..

- **నార్సింగ్ లో దారుణం.. 9వ అంతస్తుపై నుంచి కిందపడి యువతి మృతి..**
- **మై హోమ్ భుజ తొమ్మిదవ అంతస్తు పై నుండి కింద పడి యువతి..**
- **మృతి చెందిన యువతి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అశ్విత సింగ్ గా గుర్తింపు..**

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**



నార్సింగ్ లో దారుణం జరిగింది. మై హోమ్ భుజ తొమ్మిదవ అంతస్తు పై నుండి పడి యువతి మృతి చెందిన ఘటన కలకలం రేపుతుంది. మృతి చెందిన యువతి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అశ్విత సింగ్ గా గుర్తించారు. సరోగసి ద్వారా పిల్లలను కనివ్వడం కోసం ఒరిస్సా రాష్ట్రం నుంచి అశ్విత సింగ్ ను రాజేష్ బాబు అనే వ్యక్తి తీసుకువచ్చాడు. పిల్లలను కనివ్వడం కోసం పది లక్షల డీల్ మాట్లాడుకున్నాడు. గత కొన్నాళ్లుగా రాజేష్‌బాబు ప్రవర్తన నచ్చక పోవడంతో అశ్విత సింగ్ పారిపోవడానికి ప్రయత్నించింది. తప్పించుకునే క్రమంలో ప్రమాదవశాత్తు మై హోమ్ భుజ తొమ్మిదవ అశ్విత సింగ్ అంతస్తు పై నుండి కిందపడి చనిపోయింది.అశ్విత సింగ్ కు భర్త, నాలుగు సంవత్సరాల బాబు ఉన్నట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు పోలీసులు. అశ్వితాసింగ్ భర్త ఫిర్యాదు తో రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసి రాజేష్ బాబును అదుపులోకి తీసుకున్నారు. రాజేశ్ బాబు అసభ్యంగా ప్రవర్తించడంతోనే ఈ ఘటన జరిగి ఉండొచ్చని భర్త ఫిర్యాదులో పేర్కొన్నాడు. సరోగసి ప్రాసెస్ మొదలు పెట్టడానికి కోర్టు ఆర్డర్ కోసం రాజేష్ బాబు ఎదురు చూస్తున్నాడని తెలిపారు. రాజేష్ బాబు, అశ్వితా సింగ్ లో మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు పోలీసులు. గొడవలతో పాటు అశ్వితాసింగ్ చనిపోవడానికి గల కారణాలను విచారిస్తున్నారు.

# తెలంగాణకు తుపాను ముప్పు..


**మొదటి పేజీ తరువాయి**

వివరించారు.మరో రెండు రోజుల్లో వాయుగుండంగా మారి తమిళనాడుశ్రీలంక తీరాలవైపు వెళ్లే అవకాశాలున్నాయని చెప్పారు. దీని ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఫెంగల్ తుపాను ప్రభావంతో దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఒక్రటెండు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు జల్లులు పడే అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు.

నాలుగైదు రోజులపాటు విపరీతంగా చల్లగాలులు వీచే అవకాశాలు భారీగా ఉన్నాయని అన్నారు. ఈ మేరకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏపీలోని కోస్తాంధ్ర, రాయలసీమలో



ని కొన్ని ప్రాంతాల్లో నేడు, ఈనెల 28, 29న మోస్తరు నుంచి భారీ వర్షాలు కురువనున్నాయని అధికారులు తెలిపారు.




# హైదరాబాద్ నగరంలోని చెరువులపై పూర్తి పర్యవేక్షణ మాదే : హైకోర్టు


**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

హైదరాబాద్‌లోని అన్ని చెరువులకు సంబంధించి పూర్తి పర్యవేక్షణ తమదేనని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. రామమ్మ చెరువు బఫర్‌జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. హెచ్ఎండీఏ పరిధిలో 3 వేల 532 చెరువులు ఉన్నాయని జులైలో జరిగిన విచారణ సందర్భంగా ప్రభుత్వం తెలపగా వాటన్నింటికీ బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్‌ను నిర్ధరించాలని హైకోర్టు ఆదేశించింది.తదుపరి విచారణ డిసెంబర్ 30కి వాయిదా : ఇవాళ విచారణకు హాజరైన హెచ్ఎండీఏ కమిషనర్ ఇప్పటివరకు 2,793 చెరువులకు ప్రాథమిక నోటిఫికేషన్లు జారీ చేసినట్లుగా తెలిపారు. 530 చెరువులకు సంబంధించి తుది నోటిఫికేషన్లు పూర్తయినట్లుగా వెల్లడించారు. హైదరాబాద్ పరిధిలోని అన్ని చెరువులకు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్లను నిర్ధరిస్తూ తుది నోటిఫికేషన్ జారీకి 3 మాసాల సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టును కోరగా అందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. తదుపరి విచారణను డిసెంబరు 30వ తేదీకి వాయిదా వేసింది.

గురువారం 28–11–2024

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక




# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలి

- హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్
- వైభవంగా ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు
- అలరించిన సాంస్కృతిక సారథి కళాకారుల ఆటాపాట

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)రాథోడ్ రమేష్ అన్నారు. బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనకు ఏడాది పూర్తి కావొస్తున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం లో భాగంగా హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని పద్మశ్రీ నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్డీవో రాథోడ్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ విజయోత్సవాలు కార్యక్రమాన్ని ఆర్డీవో రాథోడ్ రమేష్ హనుమకొండ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి గంగవరపు వెంకట భానుప్రసాద్, ఇతర అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే ప్రజల సంక్షేమానికి గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు పథకాన్ని అమలు చేస్తుందని, రూ. 500లకే వంట గ్యాసు పథకం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి గంగవరపు వెంకట భానుప్రసాద్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు




కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కళాకారులు తమ ఆటాపాటలు, ప్రదర్శనలతో ఆకట్టుకున్నారని అన్నారు. ఈ విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ప్రజా పాలన లో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను తమ ఆటాపాటలతో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు అంతడుపుల నాగరాజు బృందం ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కళాకారులు చక్రాలరఘు, బృందం తమ ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఆఫీసర్స్ బీ అలర్ట్..!

- కొత్తగూడెం జిల్లా అధికారులకు మంత్రి స్వీట్ వార్నింగ్.
- పలు శాఖల అధికారుల పనితీరు పై ఫిర్యాదులొస్తున్నాయ్
- పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరిక
- అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం జిల్లా అధికారులపై ఫైర్ అయ్యారు. కొత్తగూడెం జిల్లా పర్యటనకు బుధవారం వచ్చిన ఆయన అప్పటికప్పుడు పలు శాఖల అధికారులతో చుంచుపల్లిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై వేటు తప్పదని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడంలో, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలుంటాయన్నారు. పలు శాఖల అధికారులపై ఫిర్యాదులొస్తున్నాయని, అవి పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... సీఎస్ఆర్ ద్వారా వచ్చే నిధులు నిర్వీర్యం అవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందవాటిని మంచి పనులకు వినియోగించాలని లేకపోతే శాఖపరమైన చర్యలుంటాయని సీపీవోను హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో జరిగే రోడ్డు అభివృద్ధి పనులకు అటవీ శాఖ నుంచి అవసరమైన అనుమతులను అలస్యం లేకుండా పొంది పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈఈలకు సూచించారు. గ్రామాల్లో పనిచేసే వంచాయతీ సెక్రటరీలు నివాసం ఓ చోట విధులు మరో చోట నిర్వహిస్తుండటంతో ఆయా గ్రామాల్లో వారికి పట్టు ఉండటం లేదని వెంటనే ఆయా గ్రామాల సెక్రటరీలు వారు పనిచేస్తున్న గ్రామాలకు నివాసం మారాలని సూచించారు. వారిపై డీపీవో పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో వీధిలైట్లు, మంచినీరు ఇతరత్రా సమస్యలేవీ లేకుండా చూడాలన్నారు. అలాగే జిల్లాలోని పలు మండలాల్లో ఎమ్మార్వోలపై వరుస ఫిర్యాదులందుతున్నాయని తెలిపారు. ఎమ్మార్వోలను పర్యవేక్షించే బాధ్యత ఆర్ డీ వో లదేనని సూచించారు. వారి పనితీరు ఎప్పటికప్పుడు తనకు అప్ డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. వాటి ఆధారంగా వారిపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్లో మెరుగైన పనితీరు కోసం ఒక్కరికే రూ.50లక్షల ఆ పై టెండర్లు ఇవ్వాలన్నారు. తద్వారా అతని పై ఒత్తిడి పెంచి పనిని త్వరగా పూర్తి చేయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆర్ డ బ్ల్యూఎస్ అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఆకస్మిక తనిఖీ చేస్తానని నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గమనిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వరిపాలన సజావుగా సాగేందుకు లోకల్ బాడీస్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకోని విధులు నిర్వర్తించాలన్నారు.

# సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి పట్ల ఖమ్మం ఎంపీ తీవ్ర సంతాపం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ హఠాన్మరణం పట్ల ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ.. ఈ వార్త తెలుసుకొని బుధవారం సంతాప ప్రకటన విడుదల చేశారు. పోటు ప్రసాద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, శ్రామిక వర్గ పోరాటాలకు తీరని లోటని పేర్కొన్నారు.



# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం

- ఆటో వర్కర్స్ యూనియన్ వనసమారాధనలో దయాకర్ రెడ్డి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం సాధ్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని గోపాలపురం మామిడితోటలో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా, అధ్యక్షుడు సిహెచ్. విప్లవ్ కుమార్ ఆధ్వర్యంలో వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అలాగే కార్మికులకు కూడా తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. మంత్రి పొంగులేటి, మరో ఇద్దరు జిల్లా మంత్రుల చొరవతో జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పక్షాన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ. నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిజ్జల రామ కృష్ణ రెడ్డి, ఆటో యూనియన్ పార్లమెంటు కమిటీ అధ్యక్షులు బొల్లిని నాగరాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సైదులు, నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, పార్లమెంటు కమిటీ ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు, నగర ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పాష, జిల్లా కార్యదర్శి దేవా, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దల నగేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాయుడు, నగర ఉపాధ్యక్షుడు జానీ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దీక్ష దివాస్‌ను విజయవంతం చేయండి



- హసన్ పర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రజనీ కుమార్

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:** కేసిఆర్ దీక్ష దివాసును విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీ కుమార్ కోరారు. ఈనెల 29న జిల్లా కేంద్రంలో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమానికి హసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.కేసిఆర్ యొక్క ఆమరణ దీక్ష పలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని భవిష్యత్తు తరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమం టిఆర్ఎస్ 66 డివిజన్ పార్టీ అధ్యక్షుడు పావిశెట్టి శ్రీధర్, మాజీ సర్పంచి చుంచు రవీందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుంచు విజేందర్, పార్టీ సీనియర్ నాయకులు వాసుదేవరెడ్డి, నదునూరి నాగరాజు, ఇమ్మడి రాజేందర్, చాతర్ల వేణుగోపాల్, వేల్పుల సాయి పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్ విద్యార్థికి బ్రాంజ్ మెడల్



**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 17 సంవత్సరాల లోపు విద్యార్థిని విద్యార్థులకు హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో గ్రేటర్ వరంగల్ పరిధి 66వ డివిజన్ హసన్ పర్తి లోగల సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న జన్ను నిశాంత్ బ్రాంజ్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపాడు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిశాంత్ ను ఘనంగా సత్కరించారు. నిశాంత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని దీవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం వెలుగటి కల్పనా రెడ్డి, ఎలక రాజు సదానందం, గడ్డం వెంకటేశ్వర్లు, గంజి బద్రీ నారాయణరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుంటు టీకాలు వేయించాలి



**జఫర్గడ్,తెలంగాణ ముచ్చట్లు:** మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గర్భకోశ వాద్యులకు చికిత్సలు, గాలి కుంటు వ్యాధికి టీకాలు, కృత్రిమ గర్భధారణ వంటి కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఉప్పుగల్ పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్, మండల పశు వైద్యాధికారి డాక్టర్.రజిత మాట్లాడుతూ... లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేస్తే ఆడ దూడలు మాత్రమే జన్మిస్తాయన్నారు. రైతులు కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి అన్నారు.33దూడలకు నట్టల నివారణ మందులు, 5గేదెలకు కృత్రిమ గర్భధారణ, 11పశువులకు గర్భకోశ వ్యాదులకు చికిత్స చేశారు.ఈ శిబిరంలో వి.ఎ మంజుల, గోపాల మిత్ర సూపర్వైజర్ రాజేశ్వర్ రావు, గోపాలమిత్రలు చిలువేరు నగేష్, కత్తుల లచ్చయ్య, రాజు, దివ్య, పాడి రైతులు పాల్గొన్నారు .

# రోడ్డు అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి



- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** రోడ్డు అభివృద్ధి పనులను పూర్తిగా నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించి ముత్యాల గూడెం, చేగొమ్మ, జీళ్లచెరువు గ్రామాల్లో చేపట్టిన సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులను సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయాలని, పది కాలాల పాటు ఉండేలా పకడ్బందీగా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులు ప్రపంచ స్థాయి క్రీడాకారులు ఎదగాలి

- "స్వామి"నారాయణ గురుకుల్ లో విలువలతో కూడిన విద్య
- ఖమ్మం లో స్వామి నారాయణ్ గురుకులం ఏర్పాటు
- ఆటలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయి
- 2024 ఒలింపిక్స్ సభలో మంత్రి "తుమ్మల"



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ , తెలంగాణ ముచ్చట్లు:**గురుకులాల విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకొని ప్రపంచస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మోనాబాద్, చేవెళ్ల రోడ్డులోని శ్రీ స్వామి నారాయణ గురుకులలో నిర్వహించిన "గురుకుల ఒలింపిక్స్ 2024" క్రీడా వేడుకలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. తొలుత క్రీడాకారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ స్వామి నారాయణ ట్రస్టు ప్రపంచవ్యాప్తంగా 60కి పైగా గురుకులాలు నిర్వహిస్తుందన్నారు. శ్రీ స్వామి నారాయణ ట్రస్ట్ దేశానికి ప్రపంచానికి విలువలు సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన విద్యనుందిస్తున్నారని తెలిపారు. మానవాళికి దేశానికి తగినంత సేవ చేసే అవకాశం ఈ విద్యాలయం ద్వారా లభిస్తుందన్నారు. దేశ సౌభాగ్యం, భారతదేశం సాంప్రదాయాన్ని విలువలను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పే అవకాశం ఈ విద్యాలయం ద్వారా లభిస్తుందన్నారు. ఖమ్మంలో ఇలాంటి విద్యాలయం ఉండాలని స్వామీజీని ఏర్పాటు చేయమని ప్రార్థించామని ఖమ్మంలో కూడా ఈ విద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం విద్యార్థులు చాలా మంది ఇక్కడ చదువుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విద్యాలయం నుంచి వెళ్లే ప్రతి పౌరుడు తలెత్తుకొని భారతావని యొక్క సంస్కృతి సాంప్రదాయాలను చాటాలన్నారు. తెలంగాణ విద్యార్థులు చదువులతోపాటు క్రీడలలో సత్తా చాటాలన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభ పాటవాలను చాటి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చదువులతోపాటు క్రీడలలో రాణించిన వారికి ఉద్యోగ భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భవిష్యత్తులో ఒలంపిక్స్ కు ఆతిథ్యమిచ్చేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తామన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక,మానసిక అభివృద్ధికి దోహదపడతాయన్నారు. శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, మానసిక ఒత్తిడి తగ్గుతుందని,సామాజిక సంబంధాలు బలపడతాయని పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఆటలతో మనసుకు ఆనందాన్ని ఇస్తాయని, శరీరాన్ని బలంగా ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు. క్రీడలు ధైర్యాన్ని మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వివరించారు. సామరస్యం, సహకారం, స్నేహం వంటి విలువలను పెంపొందిస్తాయని వీటికి తోడు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవచ్చున్నారు. తెలంగాణ ప్రభుత్వం గురుకులాల ద్వారా సమగ్ర విద్యా విధానాన్ని అమలు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు కార్పోరేట్ విద్యకుద్దీటుగా నూతన ఆధునిక సాంకేతిక పద్ధతులలో విద్యను అందిస్తున్నట్లు మంత్రి తుమ్మల వివరించారు. నూతనంగా ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటుతో ప్రపంచస్థాయి విద్యా విధానాన్ని అమలకు పూనుకున్నట్లు పేర్కొన్నారు.



## సొసైటీ భీమా చెక్కు అందజేత..

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** చింతకాని సొసైటీలో సభ్యత్వం కలిగిన నేరడ గ్రామానికి చెందిన రైతు మంకెన సీతారాములు ఇటీవల మృతి చెందగా బుధవారం వారికి సొసైటీ భీమా ద్వారా వచ్చిన రూ.50000/ (యాభై వేలు) ల చెక్కు వారి భార్య మంకెన పద్మకి చింతకాని సొసైటీ కార్యాలయం లో సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మారగాని శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు..

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



- కార్పొరేటర్ కమర్తపు మురళి.

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**స్థానిక ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10,000 రూపాయలు విలువ చేసే క్రికెట్ కిట్ ( క్రీడా సామాగ్రి ) ను కళాశాలకు వితరణగా 24 వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి బుధవారం అందించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. గోవిందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమర్తపు మురళి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదం చేస్తాయి అని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులు నేడు ప్రపంచవ్యాప్తంగా రాణిస్తూ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఈ శాంతి నగర్ కళాశాల విద్యార్థులు భవిష్యత్తులో ఐపీఎల్ క్రీడాకారుల స్థాయిలో ఎదిగే విధంగా ప్రాక్టీస్ చేయడానికి అవసరమైన కోచ్ లను కూడా ఏర్పాటు చేస్తాను అని తెలిపారు. ఈ కిట్ ద్వారా విద్యార్థుల క్రీడా నైపుణ్యం వెలికి తీయడానికి అధ్యాపకులు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. ఆడపిల్లలు కూడా క్రీడలలో పాల్గొని రాణించాలని , కళాశాలకు ఏ అవసరం వచ్చినా తాను ముందుంటానని భరోసా ఇచ్చారు. ప్రిన్సిపాల్ గోవిందరావు మాట్లాడుతూ గ్రామాలలోని క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ అంతర్జాతీయ సాయికి ఎదుగుతున్నారని తెలిపారు. కళాశాలకు అన్ని విధాలుగా సహకరిస్తున్నందుకు కమర్తపు మురళికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో నేషనల్ కరాటే టోర్నమెంట్లో మొదటి బహుమతి సాధించిన కళాశాల విద్యార్థి ఎస్ కె ఖదీర్ పాషాను , జిల్లా గ్రంథాలయ వారోత్సవాల్లో జరిగిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ ,ద్వితీయ బహుమతి సాధించిన వి సింధు, ఎల్ సంజనలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు , సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు..



## ఖమ్మం జిల్లా కేంద్రంలో దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు** :ఇండియన్ పీపుల్స్ ఫిలిం ఫ్యాక్టరీ నిర్వహణలో నిర్మిస్తున్న దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం దగ్గర ముఖ్య అతిథులుగా విచ్చేసిన అంతే తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, జనగామ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ బాల్దే మల్లేష్ కురుమ ఇద్దరు కలిసి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రతి జిల్లా నుండి కేవలం 10,000/ రూపాయల పెట్టుబడి పెట్టే స్తోమత ఉన్న సబ్బండ వర్గాల ప్రజల నుండి 26 మందిని తీసుకొని దాదాపుగా వెయ్యి మందితో ఈ సినిమా నిర్మాణం చేపట్టడం ప్రపంచ సినీ చరిత్రలోనే ఒక సంచలనం అని అన్నారు. బల్దే మల్లేశం కురుమ మాట్లాడుతూ తెలంగాణ వీరుల చరిత్రలు ఇప్పటికైనా బయటికి రావాలని అన్నారు. జనగామ జిల్లాలో 26 మంది సహ నిర్మాతలతో కూడిన రెండవ వాల్ పోస్టర్ త్వరలోనే రిలీజ్ చేస్తున్నందుకు గర్వపడుతున్నాం అని అన్నారు. ఖమ్మం జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ఖమ్మం జిల్లా కేంద్రంలో రిలీజ్ కావడం ఖమ్మం జిల్లాకే గర్వకారణం అని అన్నారు. దొడ్డి కొమురయ్య సినిమా దర్శకుడు ఎం సేనాపతి మాట్లాడుతూ 1968 లో తెలంగాణ తొలి తర ఉద్యమం ఖమ్మంలో ప్రారంభం కావడం ఆ ఉద్యమం కాస్త తెలంగాణ వ్యాప్తంగా రగులుకోవడం ఆ తర్వాత పరిణామాలతో తెలంగాణ ఏర్పడడం మనందరి అదృష్టం అలాంటి ఖమ్మం గడ్డ నుండి దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ రిలీజ్ కావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అని అన్నారు. అనంతరం మహనీయుల ఫోటోలతో ఖమ్మం కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తర్వాత జెడ్పి హాల్లో ఖమ్మం జిల్లా నుండి సబ్బండ వర్గాల నుండి సహ నిర్మాతలుగా చేరిన 26 మందికి దొడ్డి కొమరయ్య సినిమా టీం సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి విజయ్ కుమార్ ఫైనాన్స్ మేనేజర్ మోడీ టయోటా సికింద్రాబాద్, మరియు, మహబూబాబాద్ జిల్లా దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ చైర్మన్ జి సక్రు నాయక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా చైర్మన్ మొలకలపల్లి లక్ష్మి చౌదరి, ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఖిజరుల్లా, గౌరవ సలహాదారులు రాచ మల్ల ఉమా యాదవ్, వైస్ చైర్మన్ మామిడాల ఝాన్సీ, జిల్లా కన్వీనర్ దామల్ల జయ, ప్రచార కార్యదర్శి ఆకారపు కృష్ణవేణి, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దపాక విజయ్, గద్దల మరియా కుమారి, షేక్ జమీల్, ఖమ్మం నియోజకవర్గం చైర్మన్ షేక్ యాసిన్, సత్తుపల్లి నియోజకవర్గ చైర్మన్ అల్లాడి రాము, పాలేరు నియోజకవర్గ చైర్మన్ మందాడి సామ్రాజ్యం, మధిర నియోజకవర్గం చైర్మన్ షేక్ ఫక్రుద్దీన్, వైరా నియోజకవర్గ చైర్మన్ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబంలో సంతోషం తెచ్చింది ప్రజా ప్రభుత్వం



- ప్రతి కుటుంబం లబ్ధి పొందేలా ప్రజా ప్రభుత్వ పథకాలు
- మద్ది ఎల్లారెడ్డి ఫంక్షన్ హాలులో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం నిర్వహణ

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు** :ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబం లబ్ధిపొంది సంతోషంతో ఉందని తెలుపుతూ తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. అలేఖ్య పుంజాలాచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం నాయుడుపేట చౌరస్తాలోని మద్ది ఎల్లారెడ్డి ఫంక్షన్ హాలులో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలను ఆవిష్కరిస్తూ, రాజీవ్ ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా, మూసి రివర్ డెవలప్మెంట్, స్పోర్ట్స్ యునివర్సిటీ, 25 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం, డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచడం, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం ద్వారా మెయిన్స్ పరిక్షకు అర్హత పొందిన అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, సన్న రకానికి క్వింటాల్ కు 500 బోనస్ అదనంగా అందిస్తూ, త్వరగా కొనుగోలు చేసేలా చేపట్టిన చర్యలు, డ్రగ్స్ అరికట్టేందుకు తీసుకున్న చర్యలపై తమ సాంస్కృతిక కళా ప్రదర్శనలు ద్వారా కళాకారులు వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ/మైనారిటీ సంక్షేమ అధికారి కె. సత్యనారయణ, జిల్లా యువజన, క్రీడా సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, ఎం.పి.డి. ఓ. కుమార్, మండల విద్యా శాఖ అధికారి శ్రీనివాస్ రావు, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ పిఎస్ ముప్పారం గ్రామ కమిటీ ఎన్నిక



- గ్రామ శాఖా అధ్యక్షులుగా గోల్లపల్లి అనిల్

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:** ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) గ్రామ కమిటీ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా, ముప్పారం గ్రామంలో బుధవారం గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోంపేల్లి అన్వేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి,జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ హాజరయ్యారు. గ్రామ కమిటీ నాయకత్వంసమావేశంలో గోల్లపల్లి అనిల్ మాదిగ ను గ్రామ కమిటీ అధ్యక్షుడిగా, చిట్యాల భారత్ మాదిగ ను ప్రధాన కార్యదర్శిగా నియమించారు.ఉపాధ్యక్షులుగా కందుకూరి శ్రీనివాస్ మాదిగ, కందుకూరి ప్రభాకర్ మాదిగ,సహాయ కార్యదర్శి కందుకూరి అజయ్ చెందర్ మాదిగ,కార్యవర్గ సభ్యులు కందుకూరి సంబరాజ్, కందుకూరి వెంకటస్వామి, చిట్యాల రమేష్, చిట్యాల గణేష్, వస్కుల శ్రీకాంత్ తదితరులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా డిసెంబర్ 21, 2024న నిర్వహించబోయే ధర్మయుద్ధ మహాసభ ను విజయవంతం చేయడంలో భాగంగా ఈ కమిటీ ఏర్పాటు చేయబడిందని,మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో కమిటీలను బలపరిచేందుకు మండల వ్యాప్తంగా చర్యలు తీసుకుంటున్నట్లు గంగారపు శ్రీనివాస్ మాదిగ తెలిపారు. గ్రామస్థాయి నాయకులు ఒక బలమైన వ్యవస్థగా పనిచేసి, మాదిగ రిజర్వేషన్ల కోసం సమాజంలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ కమిటీ ఏర్పాటు ద్వారా స్థానిక సమస్యల పరిష్కారానికి,ప్రజల హక్కుల కోసం పోరాటానికి మద్దతు పెరగనుందని పేర్కొన్నారు.గ్రామ కమిటీ సభ్యులు,హాజరైన ప్రతినిధులు, డిసెంబర్ 21న నిర్వహించనున్న ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయడానికి తమవంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.



## పోటు ప్రసాద్ కు టియుడబ్ల్యూజె(ఐ జె యు) నివాళి

- నిజమైన కమ్యూనిస్టు వాది పోటు : రాంనారాయణ

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు** :సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ హఠన్మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యూజె ఐజెయు) జిల్లా కమిటి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది.ఈమేరకు యూనియన్ ముఖ్య నాయకులు సిపిఐ జిల్లా కార్యాలయంలోని పోటు ప్రసాద్ భౌతకకాయాన్ని సందర్శించి నివాళ్ళులు అర్పించారు.నిజమైన కమ్యూనిస్టు వాది ,నిష్కలంక పోరాట యోధుడు ,ఉద్యమాలకు మార్గదర్శకుడు పోటు ప్రసాద్ అకాల మరణం కలచివేసిందన్నారు. అందరిలో తలలోనాలుకలా వ్యవహరించే పోటు ప్రసాద్ అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని టియుడబ్ల్యూజె (ఐజెయు)రాష్ట్ర కార్యదర్శి కె రాంనారాయణ పేర్కోన్నారు. కమ్యూనిస్టు కుటుంబానికి చెందిన పోటు ప్రసాద్ విద్యార్ధి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్ని అంచలంచెలుగా సిపిఐ జిల్లా కార్యదర్శి స్ధాయికి ఎదిగారని అన్నారు.జర్నలిస్టు సమస్యలపై ఎప్పుడు కూడా సానుకూలంగా స్పందిస్తూ అండగా ఉండేవారని పేర్కోన్నారు.నిడారంబరుడు, వివాదరహితుడుగా పేరు సంపాదించుకోని రాజకీయాలకు అతీతంగా ఎంతో మంది అభిమానులను తన సొంతం చేసుకున్నారని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలను తు. చ తప్పకుండా పాటిస్తూ కార్మిక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని ఆయన చెప్పారు. నివాళ్ళులు అర్పించిన వారిలో రాంనారాయణతోపాటు టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు,జిల్లానాయకులు నల్లజాల వెంకట్రావ్,మైనోద్దీన్,తాళ్ళూరి మురళీ, జనార్ధనాచారి,కళ్యాణ్, చెరుకుపల్లి శ్రీనివాస్,గోసుల నాగేశ్వర్ రావు,బుర్రి శ్రీనివాస్,సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్ రావు,ఎన్ ఎస్ రావు,తుమ్మలపల్లి ప్రసాద్, తదితరులు ఉన్నారు. ఈ సందర్బంగా పోటు ప్రసాద్ కుటుంబ సభ్యులకు టియుడబ్ల్యూజె జిల్లా కమిటి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేసింది.



## కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన ఎంపీలు రఘురాం రెడ్డి బృందం

- ఖమ్మం జిల్లాలో హైవేల గురించి ప్రస్తావించిన లోక్ సభ సభ్యులు రామ సహాయం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి బుధవారం కలిశారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ రఘురాం రెడ్డి.. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ మిగతా ఎంపీలు మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేష్ శెట్కర్ , గడ్డం వంశీకృష్ణ తదితరులతో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో.. కొనసాగుతున్న నేషనల్ హైవేల పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీలు కోరారు. జాప్యం లేకుండా వేగవంతం చేయాలని విన్నవించారు. రాష్ట్ర పర్యటనకు రావాలని.. ఇక్కడి హైవేల నిర్మాణ పురోగతిపై సమీక్షించాలని కోరారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రాజెక్టులపై ప్రస్తావించిన ఎంపీ రఘురాంరెడ్డిఉభయ ఖమ్మం జిల్లాలకు సంబంధించిన పలు హైవేల అంశాలను కేంద్ర మంత్రి గడ్కరీ కి ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి వివరించారు. ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో.. తల్లంపాడు, సోమవరం, చిట్ట గూడెం, రేచర్ల అలైన్మెంట్ గురించి, కోదాడఖమ్మం హైవే పనులపై మాట్లాడారు. ఖమ్మం విజయవాడ జాతీయ రహదారికి సంబంధించి.. వీ.వెంకటాయపాలెం గ్రామం నుంచి బ్రాహ్మణపల్లి వరకు ప్యాకేజీ 1 పై చర్చించారు. ఇంకా.. కొత్తగూడెంలో నూతన కలెక్టరేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, పట్టి పినపాక వద్ద కిన్నెరసానిపై రెండవ వంతెన నిర్మాణ అవసరం, కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్ వరకు, భద్రాచలం పట్టణంలో సెంట్రల్ లైటింగ్ కావాలని కోరారు. ఎన్ హెచ్ 65 జగ్గయ్యపేట వయా వైరా నుంచి కొత్తగూడెం వరకు జాతీయ రహదారిగా ప్రకటన, అప్ గ్రేడేషన్ ప్రతిపాదనలపై ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడారు. అనంతరం ఎంపీలంతా.. కేంద్ర మంత్రి గాడ్కరీని శాలువాతో సత్కరించి..రాష్ట్ర పర్యటనకు రావాల్సిందిగా కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలి..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులు పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ప్రభుత్వ పాఠశాలల పని తీరుపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాఠశాలల హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ. లతో సమీక్షించారు. పాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఖాళీలు ఏర్పడ్డాయా, విద్యార్థుల హాజరు, పేరెంట్ టీచర్స్ మీటింగ్, నాలెడ్జ్ బుక్ లెట్, మిడ్ డే మిల్, సైన్స్ ఫెయిర్, న్యూట్రీ గార్డెన్, 10వ తరగతి పరీక్షలు, తదితర అంశాలపై మండలాల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో 10వ తరగతి పరీక్షలు చాలా కీలకమని, ఇక్కడ ఫెయిల్ అయిన విద్యార్థులు చదువు నిలిపి వేసే ప్రమాదం ఉందని, కావున వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వారం రోజులలో బాగా చదివే పిల్లలు ఏ కేటగిరి, యావరేజ్ పిల్లలను బీ కేటగిరీ, ఫెయిల్ అవుతారు అనుకునే పిల్లలను సి కేటగిరీ గా విభజించాలని అన్నారు. బీ క్యాటగిరి పిల్లలు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు పరిశీలించి, అందులో వారికి అవసరమైన అదనపు శిక్షణ అందించాలని అన్నారు. సి కేటగిరీ పిల్లలకు ముఖ్యమైన పాఠ్యాంశాలు అనేకసార్లు బోధిస్తూ పాస్ అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని అన్నారు. ప్రతి క్యాటగిరి విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థులకు పరీక్షలు అలవాటు అయ్యే విధంగా వీలైనంత వరకు ఎక్కువ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. సీ కేటగిరీ విద్యార్థులకు ఇప్పటి నుంచి గతంలో పరీక్షలలో అనేకమార్లు వచ్చిన ప్రశ్నలు, పాఠ్యాంశాలు బోధిస్తూ వారానికి రెండు రోజులు పరీక్షలు పెట్టాలని అన్నారు. చదువులో వెనుకబడిన సి క్యాటగిరి విద్యార్థుల తల్లి దండ్రులకు వారానికి 2 సార్లు ఫోన్ చేస్తూ పిల్లలను ఇంట్లో కూడా కొంత సమయం చదివించాలని, చదివే వాతావరణం ఇంట్లో కల్పించాలని, నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులు కౌన్సెలింగ్ చేయాలనీ అన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఆ సమయంలో వారికి మంచి పౌష్టికాహారం అందించాలని, దీనికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల కోసం జనవరి నెలలో ఒక మోటివేషన్ సెషన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులకు ఏదైనా సలహాలు, సూచనలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 8వ తరగతి చదివే విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందించేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నామని, 16 పాఠశాలల్లో అమలు చేశామని అన్నారు. 16 పాఠశాలల్లో మంచి ఫలితాలు వచ్చాయని, మిగిలిన ఉన్నత పాఠశాలలో సైతం స్పోకెన్ ఇంగ్లీష్ విద్యార్థులకు నేర్పే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ ద్వారా వచ్చే మార్పు ఇతర శాఖల ద్వారా సాధ్యం కాదని, మన పై అత్యధిక బాధ్యత ఉంటుందని, దీనినీ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డా. శ్రీజ మాట్లాడుతూ పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్లు ఏదైనా కారణం చేత సెలవు లో ఉంటే మండల పరిధిలో డిప్యూటేషన్ విధులు కేటాయించి ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. విద్యార్థుల హాజరు అంశాన్ని ప్రతి వారం మండల విద్యా శాఖ అధికారి రివ్యూ చేయాలని, తక్కువ హాజరు ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి ఫాలో అప్ చేయాలని అన్నారు. పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్ ఏర్పాటుకు వీలుగా అవసరమైన కూరగాయల మొక్కలు, మెడిసినల్ మొక్కలు గ్రామాలలోని నర్సరీలో పెంచేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అభ్యాస దీపికలతో పాటు విద్యార్థులకు మరింత సమాచారం అందించేందుకు ఖమ్మం నాలెడ్జ్ బుక్ లెట్ తయారు చేస్తున్నామని, మండలాలలో ఒక్కో సబ్జెక్ట్ నుంచి నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఈ బుక్లెట్ రూపొందిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం పర్యవేక్షణకు ప్రతిరోజు ఒక్క ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలని, పిల్లల భోజనం నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, ఎం.ఈ.ఓ లు, హెడ్మాస్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# నిష్కలంక ప్రజా నాయకుడు, ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ సారథి



- పోటు ప్రసాద్ హఠాన్మరణం
- విద్యార్థి దశ నుంచి ప్రజా ఉద్యమాలలోనే
- నివాళులర్పించిన పలువురు ప్రముఖులు సంతాపం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** నిష్కలంక ప్రజా నాయకునిగా అసలైన కమ్యూనిస్టుకు నిర్వచనంగా చెప్పుకునే ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ సారథి, సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, (64)బుధవారం ఉదయం వాకింగ్ చేస్తూ గుండెపోటు రావడంతో అక్కడిక్కడే కుప్పకులాడు స్నేహితులు ప్రాథమిక చికిత్స అందిద్దామనుకునే లోపు ఆయన మరణించారు. ప్రసాద్ కు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా గరిడేపల్లి మండలం రంగాపురం (వెలిదండ) గ్రామంలో సంపన్న రైతు కుటుంబంలో 1సెప్టెంబర్ 1960 లో పోటు రాఘవయ్య సక్కుబాయి దంపతులకు జన్మించారు. పోటు ప్రసాద్ నాయనమ్మ యర్రమ్మ కమ్యూనిస్టు ఉద్యమంలో కాకలు తీరిన మహిళగా ఖ్యాతి గడించింది. ఆమె వారసత్వాన్ని అందుకున్న ప్రసాద్ తండ్రి రాఘవయ్యా సాయుధ పోరాటంలో వీరోచిత పాత్ర నిర్వహించారు. నాయమ్మ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న ప్రసాద్ విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు పార్టీ భావజాలాన్ని పునికి పుచుకున్నారు. ఎ.ఐ.ఎస్.ఎఫ్లో చురుకైన పాత్ర నిర్వహిస్తూ ఖమ్మంలోని సిద్ధారెడ్డి కళాశాలలో డిగ్రి పూర్తి చేశారు. ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర నాయకునిగా పనిచేసి అంచెలంచలు గ ఎదిగారు. గ్రామంలో ఘర్షణలు యావత్ కుటుంబం ప్రజా ఉద్యమాలలో పనిచేస్తుండటం తో ఆర్థిక ఇబ్బందులు కూడా ఎదురయ్యాయి. రాజకీయ ఘర్షణల కారణంగా పొలాలు దున్ని వ్యవసాయం చేసే పరిస్థితి లేక పోవడంతో ఖమ్మం లో కొంతకాలం ట్రాక్టర్తో కిరాయిలు చేస్తూ గడిపారు. కొద్ది విరామం తరువాత భారత కమ్యూనిస్టుపార్టీ పిలుపు మేరకు జిల్లా ఎ.ఐ.టి.యు.సి బాధ్యతలు నిర్వహించారు. సుదీర్ఘకాలం పాటు ట్రేడ్ యూనియన్ రంగంలో పనిచేస్తూ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ సమితి సభ్యునిగా పనిచేస్తూ సంఘటిత, అసంఘటిత రంగంలో బలమైన కార్మిక ఉద్యమాన్ని ప్రసాద్ నిర్మించారు. నిస్వార్థంతో పనిచేసే తత్వం, కలుపు కోలు గుణం, ఉన్నది ఉన్నట్లు సూటిగా మాట్లాడే తత్వం ప్రసాద్ను ఒక బలమైన నాయకునిగా తయారు చేయడంతోపాటు ఆయనకు పెద్ద సంఖ్యలో అభిమానులు ఏర్పడేలా చేసింది. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పోటు ప్రసాద్ను గౌరవించడమే కాదు. ఆయన మాటకు విలువనిచ్చే వారు. ఎర్ర జెండా పట్ల తనకున్న అభిమానాన్ని నిరంతరం చాటారు. 2020 ఫిబ్రవరి 18 వ తేదీన ఖమ్మం జిల్లా సి.పి.ఐ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2022 ఆగస్టు 5,6, 7 తేదీలలో వైరా లో జరిగిన జిల్లా మహాసభలో మరోసారి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ప్రజా ఉద్యమ నిర్మాణం లోను, ప్రజా సంఘాల నిర్మాణం లోను ప్రసాద్ కు ఓ ప్రత్యేకత ఉండేది. రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లా కార్యాలయంలో ప్రజా సంఘాల బలోపేతానికి సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్ష చేశారు. పార్టీ శత వసంతాల సందర్భంగా ఖమ్మం జిల్లాలో వేడుకల నిర్వహణ అన్నింటికి మించి శత వసంత సంబురాల కు పార్టీశ్రేణుల ను సన్నద్ధం చేస్తున్న తరుణంలో ఆయన హఠాన్మరణం పొందారు. పోటు ప్రసాద్ యావత్ కుటుంబం కమ్యూనిస్టు ఉద్యమంలోనేపోటు ప్రసాద్ యావత్ కుటుంబం కమ్యూనిస్టు ఉద్యమంలోనే పనిచేశారు. నాయనమ్మ ఎర్రమ్మ తెలంగాణ సాయుధ పోరాట కాలంలో నైజాం సైన్యం శిరోముండనం చేసి ఊరేగింపు చేసినా కొడుకు జాడ చెప్పకుండా చిత్రహింసలు అనుభవించారు. 100 ఎకరాల ఆసామి ఆయిన ఎర్రమ్మ తన పిల్లలతో గుంటూరు మిర్చియార్డ్ కూలీలతో కలిసి జీవించారు. యర్రమ్మ కూతుళ్ళు, కుమారులుకూడా కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేశారు. కుమారుడు రాఘవయ్య హుజూరు నగర్ తాలూకా నాయకునిగా పనిచేశారు. పలుమార్లు ఆయన ఇంటిపై దాడి చేశారు. వెలి దండ ప్రాంతంలో డాబా రాఘవయ్య గా ప్రసిద్ధిగాంచిన ఆయన ఇంటిని కూల్చేందుకు కాంగ్రెస్ పలుమార్లు ప్రయత్నించింది. తుది శ్వాశ్వత వరకు కమ్యూనిస్టుగా జీవించారు. ప్రసాద్ సోదరి పోటు కళావతి మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు గా పనిచేసి ప్రస్తుతం ఖమ్మం జిల్లా పార్టీ కార్యవర్గసభ్యులు గా ఉన్నారు. సోదరుడు రమేష్ ఎ.ఐ.టి.యు.సి. నాయకునిగా పనిచేసి గుండె పోటుతో మరణించారు. మరో సోదరుడు పూర్ణ చందర్రావు కమ్యూనిస్టుపార్టీ లో పనిచేస్తున్నాడు. పోటు ప్రసాద్గారి కుటుంబ సభ్యులు ఎక్కడున్నా సగౌరవంగా తాము కమ్యూనిస్టులమని చెప్పుకొని ఉద్యమంలో ముందు నడుస్తాయి. పలువురి నివాళీపోటు ప్రసాద్ అకాలమరణం ఖమ్మం జిల్లా రాజకీయ వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతి గురిచేసింది. నిరంతరం ప్రజా ఉద్యమాలలో ఉండే ప్రసాద్ గుండె పోటుతో మరణించార నే వార్తతో పెద్ద సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీకార్యాలయానికి చేరుకున్నారు. ప్రసాద్ పార్థివ దేహంపై సి.పి.ఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అరుణపతాకాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమం ప్రసాద్ మరణంతో నిజమైన కమ్యూనిస్టును కోల్పోయిందన్నారు. ప్రసాద్ మరణం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సి.పి.ఎం రాష్ట్ర తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు ఎస్.వీరయ్య, పి.సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, కాంగ్రెస్పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, న్యూ.డె. రాష్ట్రకార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, ఎం.ఎల్. పార్టీ ప్రముఖులు అవులూరి మధు, గుర్రం అచ్చయ్య, ఆవుల అశోక్, రామయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, బానోత్ చంద్రావతి, మాజీ ఎం.ఎస్.సి. బాలసాని లక్ష్మినారాయణ, సి.పి.ఐ సీనియర్ నాయకులు పాకాల పాటి వెంకటేశ్వరరావు, మహ్మద్ మౌలానా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.కె. సాబీర్ పాషా, గన్నా చంద్రశేఖర్, దండి సురేష్ విద్యా సంస్థల యాజమాన్యాలు, గ్రానైట్ అసోసియేషన్స్ ప్రముఖ వైద్యులు డాక్టర్ పి. గోర్కి, డాక్టర్ వై.ప్రసాద్, డాక్టర్ బారవి, డాక్టర్ యల మంచలి రవీంద్రనాద్, న్యాయవాదులు, ప్రజా సంఘాల బాధ్యులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. పలువురి సంతాపంపోటప్రసాద్ మృతిపట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎం.పి.లు రేణుకా చౌదరి, వద్దిరాజు రవిచంద్ర, రామసహాయం రఘురామరెడ్డి, ఎం.ఎల్.ఎలు ప్రముఖ సంగీత దర్శకులు వందేమాతరం శ్రీనివాస్, పలువురు జర్నలిస్టులున్నారు. సి.పి.ఐ నారాయణ సంతాపంపోటు ప్రసాద్ మృతి పట్ల సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నిబద్దదతగలిగిన కమ్యూనిస్టును కోల్పోయారన్నారు. అమెరికాలో ఉన్న నారాయణ పోటు ప్రసాద్ కుమారుడు స్వాతిక్ తో మాట్లాడి మనోధైర్యం కల్పించారు.

## గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య



**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా మదనాపురం బాలుర గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థి ప్రవీణ్ ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఉదయం ఈ సంఘటన చోటు చేసుకుంది. దుప్పటితో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ప్రవీణ్ ఆత్మహత్య చేసుకున్నాడు. కొన్నూరు గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే విద్యార్థి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు గల కారణాలు తెలియాల్సి ఉన్నది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిట్టా చంటి నూతన గృహ ప్రవేశానికి హాజరైన జంగా రాఘవ రెడ్డి



**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**హనుమకొండలోని గుడిబండ ప్రాంతంలో 64వ డివిజన్ మడికొండ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జిట్టా చంటి నూతన గృహప్రవేశ వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన గృహ యజమానులైన జిట్టా చంటి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి,వారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పొట్ల రాజు యాదవ్, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్, మడికొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు దువ్వ విజయ్, కొప్పుల నవీన్, సంపత్ రెడ్డి, వినయ్ దాస్, శివ పాల్గొన్నారు.

## రైతు సదస్సు విజయవంతం చేయాలి



- వనపర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు** :వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ లో ఈనెల 30న నిర్వహించే రైతు సదస్సు కు రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వనపర్తి మార్కెట్ యాడ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆధునాతన సాగు పద్ధతులపై వ్యవసాయ శాఖ, ఉద్యానవన,పశుసంవర్ధక శాఖ అధర్వంలో ఈ నెల 28 నుంచి 150 స్టాళ్లతో వివిధ రకాలను వ్యవసాయ ఉత్పత్తుల ఏర్పాటు చేసి ప్రదర్శన ఇస్తారు.ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చైర్మన్ జి చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి గారు, జిల్లా ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు ఉన్నంత అధికారులు పాల్గొంటున్నారు. కావున రైతులందరూ ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

## అయ్యప్పలకు మహా అన్నదానం!



- అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పది!
- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్.

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఇంటి వద్ద అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని కుల మతాలకతీతంగా అందరూ భగవంతుని ఆశీస్సులు పొందాలని. ప్రతి మనిషి జీవితంలో ఒక్కసారైనా అన్నదానం నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం మండల పరిధిలోని స్వాములకు అన్నదానంచేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు జక్కంపూడి ఉపేంద్ర స్వామి. మెండ్రు పుల్లయ్య స్వామి. ధనియాకుల హనుమంతరావుస్వామి. తొండల ముత్తయ్యస్వామి.బొమ్మగాని నాగేంద్ర బాబు స్వామి.మేకల మహేష్ బాబు స్వామి. బి నాగరాజు స్వామి. శేఖర్ స్వామి. తిరుమలరావు స్వామి. ఎల్లయ్య స్వామి. అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్. యువజన సంఘం నాయకులు చిత్తూరుసింహాద్రి యాదవ్. సత్తి వెంకన్న యాదవ్.బండారు ప్రభాకర్ యాదవ్. జిల్లా నాయకులు తోటకూర శివయ్య. గ్రామ పెద్దలు అంబడిపూడి వెంకటేశ్వర్లు. బానోతు నరసింహ నాయక్. ధరావతులాలు. శీలం పుల్లయ్య. జక్కంపూడి వెంకటేశ్వర్లు.మేకపోతుల మహేష్ గౌడ్.ఎస్కె ఫతేమహ్మద్. అంబటిపూడి సత్యనారాయణ. చల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల పునాదులతో బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని చూస్తోంది

**రాష్ట్ర మంత్రి సీతక్క**



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్రంలో ఇథానాల్ ఫ్యాక్టరీల ఏర్పాటు, అంగీకారాలకు సంబంధించి మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ చర్యలు, అవినీతి ఆరోపణలతో అధికారంలోకి రావాలని ప్రయత్నించుతోందని సీతక్క ఆరోపించారు.వేములవాడ నుండి దిలావర్‌పూర్, గుండంపల్లి మధ్యలో నిర్మించబడిన ఇథానాల్ ఫ్యాక్టరీపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. “ఈ ఫ్యాక్టరీకి అన్ని రకాల అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చినవని” మంత్రి పేర్కొన్నారు. మునుపటి ప్రభుత్వం అనుమతులపై జారీ చేసిన నిర్ణయాలు, ఫ్యాక్టరీ స్థాపనకు సంబంధించి బిఆర్ఎస్, బీజేపీ నేతల పాత్రలు ప్రశ్నించారు.“మా ప్రభుత్వం వచ్చాక, ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అయినా మా పై కుట్రలు జరుగుతున్నాయని” మంత్రి సీతక్క అన్నారు. మాజీ మంత్రివర్గ సభ్యులు, ముఖ్యంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబం ఈ ఫ్యాక్టరీ స్థాపనలో కీలకంగా ఉన్నారని తెలిపారు. “కేసీఆర్, కేటీఆర్ కూటమిగా ఫ్యాక్టరీ స్థాపనకు అనుమతులు జారీ చేశారు” అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.2022లో పీఎంకే డిస్టిలేషన్ కంపెనీ అనుమతుల కోసం అప్లై చేసి, 2023లో ఆమోదం పొందినట్లుగా వివరించారు. “ఈ కంపెనీకి అన్ని అనుమతులు, నీళ్ల కేటాయింపు, పర్యావరణ అనుమతులు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చింది” అని చెప్పారు.ఇథానాల్ ఫ్యాక్టరీ స్థాపన రైతుల పంటలను ముప్పు చూపుతోందని మంత్రి సీతక్క ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అంచనా వేసిన పథకాలు రైతుల సంక్షేమానికి కంటే వ్యాపార ప్రయోజనాలకు అనుకూలంగా మారాయని వివరించారు.“ఇది కేసీఆర్, కేటీఆర్ అధికారంలో ఉండగా అనుమతులు ఇచ్చిన డిస్టిలరీ సంస్థ. ఇప్పుడు రైతులపై నేరుగా దాడులు జరుగుతున్నాయి” అని ఆరోపించారు.“బిఆర్ఎస్, బీజేపీ నేతలు తమ తప్పులను సరిచేయకుండా విమర్శలు చేస్తున్నారని, వాస్తవం ఏమిటో తేల్చాలని” మంత్రి సీతక్క పేర్కొన్నారు. “ఇథానాల్ ఫ్యాక్టరీపై మాట్లాడేందుకు దమ్ము ఉంటే, వాస్తవాలను తెలియజేయాలి,” అని వారు అన్నారు.




# మరుగుదొడ్ల నిర్వహణపై అవగాహన

**తాటికాయల గ్రామంలో కేంద్ర అధికారుల బృందం పర్యటన**

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**
“మరుగుదోడ్డే కానీ అది మా ఆత్మ గౌరవం నిలిపే నిలయం” అనే నినాదంతో, జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, వరల్డ్ టాయిలెట్స్ డేను (నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 వరకు ) నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో ప్రత్యేక కేంద్ర బృందం బుధవారం పర్యటించింది. మరుగుదొడ్ల యొక్క నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించి, వాటి సరైన వాడకం కోసం మార్గనిర్దేశం చేశారు.ఈ పర్యటనలో సెంట్రల్ టీం సభ్యులు మరుగుదొడ్ల నిర్వహణ మరియు వాటి వాడకం పై గ్రామస్తులతో ముచ్చటించి, అవగాహన పెంచేందుకు ప్రయత్నించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీ.ఆర్.డి.ఓ శ్రీనివాస రావు, మండల ఎం.పి.డీ.ఓ అనిల్, స్వచ్ఛ భారత్ మిషన్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్,పంచాయితి కార్యదర్శి చామంతి,ఏ.పి.ఓలు, కేంద్ర బృందం పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలను తొలగించే ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ,తెలంగాణ ముచ్చట్లు:**
ప్రజల కష్టాలను అర్థం చేసుకొని, వారి పక్కన నిలిచి వారిని కాపాడడంలో ఎప్పుడూ ముందుంటున్న నేత వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. తాజాగా, అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స కోసం వచ్చిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసర ఎల్వోసీలు మంజూరు చేసి, వారి కోసం కార్పొరేట్ స్థాయి వైద్య చికిత్సలు అందించే చర్యలు తీసుకున్నారు.ఒకే రోజు, వేములవాడ పట్టణం, గంభీరావుపేట మండలం, కథలపూర్ మండలంలోని 4 నిరుపేద కుటుంబాలకు ఎల్వోసీ ద్వారా మొత్తం రూ. 8 లక్షల 50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

**ఎల్వోసీ లబ్ధిదారులు:**

**వి. అవినాష్ (వేములవాడ పట్టణం) రూ.2,50,000,**
**కే. అమృత (గంభీరావుపేట మండలం, శ్రీగాధ గ్రామం)రూ. 2,50,000,**
**వై. గంగాధర్ (కథలపూర్ మండలం, దులూర్ గ్రామం) రూ. 1,50,000**



**కె. శంకరయ్య (వేములవాడ అర్బన్ మండలం, అనుపురం గ్రామం) రూ. 2,00,000.**
ఈ సహాయం ద్వారా, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆర్థికంగా పీడితమైన ప్రజలకు అండగా నిలబడినట్టయింది. వైద్య సేవలకు అవసరమైన ఆర్థిక మద్దతు అందించడం, నిరుపేద కుటుంబాలకు అవశ్యకమైన వైద్య చికిత్సలను అందజేయడం వంటి అనేక చర్యలు తీసుకుని, ప్రజల జీవితాలను మారుస్తున్నారు.

# నేలకొండపల్లిలో దంపతుల హత్య

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**
ఇంటికి అద్దె కోసం వచ్చి భార్యాభర్తలను చంపారు దుండగులు.నేలకొండపల్లిలో నివాసం ఉంటున్న ఎర్రా వెంకటరమణ అనే వ్యక్తి ఇంటికి రెంట్ కోసం పది రోజుల క్రితం ముగ్గురు వ్యక్తులు వచ్చారు.ఇల్లు తమకు నచ్చిందంటూ అడ్వాన్స్ గా యజమాని డిమాండ్ చేయగా కొంత డబ్బును ముగ్గురు వ్యక్తులు ఇచ్చి వెళ్లారు. ఆ తర్వాత రాత్రి వచ్చిన వారు యజమాని ఇంట్లోనే భోజనం చేసి వెళ్ళారు. మరుసటి రోజు అర్ధరాత్రి సమయంలో వచ్చి వారు వెంకటరమణను ఆయన భార్య కృష్ణ కుమారికి కళ్ళలో కారం కొట్టి హత్య చేశారు. ఇంటి చుట్టూ కారం చల్లి తర్వాత ఇంట్లో ఉన్న నగదు, బంగార నగలు దోచుకుని అక్కడి నుంచి పరారయ్యారు. వెళ్లే ముందు ఇంటి చుట్టూ కారం చల్లారు. రోజూ లాగానే వెంకటరమణ కుమార్తె ఫోన్ చేయగా స్విచ్అప్ వచ్చింది. తల్లిదండ్రులు ఫోన్ లిఫ్ట్ చేయక పోవటంతో అనుమానం వచ్చిన ఆమె హూటహూటిన ఇంట్లోనే అద్దెకు ఉన్నవారికి



ఫోన్ చేసి విషయం చెప్పింది. వారు ఇంట్లోకి వెళ్లి చూడటంతో తాళం వేసి ఉందటని, ఇంటి చుట్టూ కారం చల్లి ఉన్నదాని చూశారు. వెంటనే ఈ విషయాన్ని కుమార్తెతో పాటు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన తీరును పరిశీలించారు. పింగర్ ప్రింట్స్ క్లూస్ టీమ్ అధికారులు సేకరించారు. డాగ్ స్క్వాడ్ ద్వారా పరిసరాలను గాలించారు. పక్కనే ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్ను పరిశీలించారు పోలీసులు. కుమారుడు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యమస్ఫూర్తి రగిలించే విధంగా

# దీక్ష దివాస్ నిర్వహించాలి

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**
యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ 29న జరిగే దీక్ష దీవాస్ సన్నాహక సమావేశం మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ అధ్యక్షతన బుధవారం జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి మాజీ జెడ్.పి.ఛైర్మెన్ సందీప్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 29, 2009 న కె.సి.ఆర్ గారి దీక్షవల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు.ఆనాటి ఉద్యమ స్ఫూర్తితో మన పార్టీ శ్రేణులలో ఉత్సాహం నింపుతూ కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రజలు ఈరోజు కె.సి.ఆర్ వైపు చూస్తున్నారని ఎప్పుడు ఎన్నికలు జరిగినా స్థానిక సంస్థల,జనరల్ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ ప్రభంజనం మోగిస్తుందని అన్నారు.నాయకులు ఉద్యమ స్ఫూర్తితో దీక్ష దీవాస్ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కె.సి.ఆర్ గారు 2009 నవంబర్ 29న చేసిన దీక్ష దీవాస్ మూడు తరాల ఉద్యమాన్ని ఉధృతం చేసి తెలంగాణ రాష్ట్రం సాదించిపెట్టిందని అదే స్ఫూర్తితో పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక



విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీ పిలుపు మేరకు జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా దీక్ష దీవాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని ,తెలంగాణ అమరవీరులకు నివాళులు తెలంగాణ తల్లికి నివాళులుకె.సి.ఆర్ కటావుట్ కు పాలాభిషేకం ఉద్యమ స్ఫూర్తి నింపుతూ ఫోటో ప్రదర్శన.ఆసుపత్రిలో పండ్లు పాలు పంచి కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కె.సి.ఆర్ గారు తెలంగాణ సాధించడమే కాకుండా 10ఎండ్లలో తెలంగాణ నవనిర్మాణము చేశారని అన్నారు. ఈరోజు ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను నమ్మి అధికారం ఇచ్చి నానా హరిగోస పడుతున్నారని అందుకే దీక్ష దీవాస్ స్ఫూర్తితో ప్రజల తరుపున పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రజలు రేవంత్ రెడ్డి మోసాలను గ్రహించి ఈరోజు కె.సి.ఆర్ గారి నాయకత్వం కోరుకుంటున్నారని ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా పనిచేసి ప్రజలకు అండగా నిలవాలని అన్నారు.కె.సి.ఆర్ గారు వ్యవసాయ శాఖ అప్పగిస్తే రైతును రాజుగా నిలబెట్టి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చినాము కానీ నేడు రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేక చర్యలు చేస్తూ రైతుల ఉసురుపోసుకుంటుందని,అన్ని వర్గాల ప్రజలు కె.సి.ఆర్ వైపు చూస్తున్నారని రాబోవు ఎన్నికలలో బి.ఆర్.ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. గట్టు యాదవ్, వామాన్ గౌడ్,వాకిటి.శ్రీధర్,పి.రమేష్ గౌడ్,పెండెం.కురుమూర్తి యాదవ్, నందిమల్ల. అశోక్,విశ్వేశ్వర్,కృష్ణా నాయక్,రఘుపతి రెడ్డి,వనం .రాములు,వేణు,విజయ్ కుమార్,రాళ్ళ.కృష్ణయ్య,రఘు రామ రావు,చంద్రశేఖర్ నాయక్,జాత్రి నాయక్,ఉస్మాన్, టీక్యానాయక్,సేనాపతి మరియు కౌన్సిలర్స్,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి కుటుంబానికి అండగా ఉంటాం

**○ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**
మదనాపురం గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి కుటుంబానికి అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి,దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డితో కలిసి వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలోని ఎస్సి గురుకుల పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి మృతదేహాన్ని బుధవారం రాత్రి వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ రూమ్ పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.గురుకులాలలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.వనపర్తి అనంతరం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వనపర్తి పట్టణం పిర్గుట్ట ప్రాంతానికి చెందిన క్రాంతి,గోపాల్పేట్ మండలం మున్నూరు గ్రామానికి చెందిన శ్రీధర్ గౌడ్,కొత్తకోట మండలం కనిపెట్ట గ్రామానికి చెందిన జయసుధ మహిళను ఆరోగ్య పరిస్థితులపై వైద్యులనడిగి తెలుసుకున్నారు. పరిస్థితి విషమంగా ఉన్న క్రాంతి సత్వరమే నిమ్స్ ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో కూర్చొని తన రెఫెరల్ లెటర్ ను హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి వ్రాసి వైద్యులకు అందించి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ జనరల్ సర్జన్, డ్యూటీ డాక్టర్లు ఇస్మాయిల్ ప్రణీత సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ కుమార్,రాగి వేణు,యాదయ్య, గోపాల్పేట మండల కార్యదర్శి జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి మదనపురం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ సబ్సిడీ

# రుణాలు అందించాలి



**○ తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం విజ్ఞప్తి**

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**
బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు అందించాలని కోరుతూ తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, బిసి కుల సంఘాలు హన్మకొండ జిల్లాలో బిసి కార్పొరేషన్ డీడీ రాంరెడ్డికి వినతి పత్రం సమర్పించాయి. ఈ సందర్భంలో రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయకుమార్ మాట్లాడుతూ, భారతదేశంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి బిసి, ఎంబీసీ, సంచార జాతుల వర్గాలు అనేక రంగాలలో వెనుకబడిపోయాయని, గత ప్రభుత్వాలు వీటి అభివృద్ధి కోసం సకాలంలో చర్యలు తీసుకోలేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో లక్షలాది విద్యార్థులు ఉన్నత విద్యను పూర్తి చేసి, ఉద్యోగాలు లేక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని, గత ప్రభుత్వాలు బిసి వర్గాల సమస్యలను గుర్తించి పరిష్కరించలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో, బిసి కుల సంఘాలు పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించడంతో, ప్రభుత్వం బిసి కులాల యువతీ, యువకుల జీవనోపాధి కోసం బిసి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, సబ్సిడీ రుణాలు ఐదు వేల నుండి లక్ష రూపాయల వరకు బిసి బందు పేరుతో అందించడం జరిగిందని తెలిపారు.కానీ, 20242025 బడ్జెట్‌లో బీసీలకు ఎనిమిది వేల కోట్ల మంజూరు అయినప్పటికీ, ఈ ఏడాది ఎప్పటికి రుణాల కోసం అర్హులైన బిసి కులాలకు సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి సంబంధించిన గైడ్‌లైన్స్ ఇవ్వలేదు. ఈ సందర్భంగా, ఆన్‌లైన్ ద్వారా రుణం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించి, అర్హులైన రుణ లబ్ధిదారులకు రుణాలు విడుదల చేయాలని బిసి బహుజన సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆకారపు మోహన్, తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నూతన కంటి ఆనందం, తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు సమ్మయ్య, గంగపుత్ర సంఘం నాయకుడు బర్కం రాంమోహన్ ఇతరులు పాల్గొన్నారు.

## తాటికాయలలో ఘనంగా

# బ్రూస్ లీ జన్మదిన వేడుకలు





**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**
హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో ప్రముఖ కరాటే,కుంగ్ ఫూ దిగ్గజం బ్రూస్ లీ జన్మదిన వేడుకలు ఎంతో హర్షాతిరేకాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు కరాటే, కుంగ్ ఫూ మాస్టర్ ఎర్ర రమేష్ సారథ్యంలో,రెడ్ స్టార్ కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగాయి.విద్యార్థులు,గ్రామస్తుల మధ్య బ్రూస్ లీకి నివాళి అర్పిస్తూ కేకును కట్ చేశారు. విద్యార్థులు తమ సంప్రదాయ మానవ రక్షణ శైలి దుస్తుల్లో పాల్గొని బ్రూస్ లీ పాత్రమాత్రాన్ని ప్రదర్శిస్తూ తమ శిక్షణ పట్ల అంకితభావాన్ని చాటుకున్నారు .ఈ సందర్భంగా ఎర్ర రమేష్ మాట్లాడుతూ, “బ్రూస్ లీ త్యాగం, కఠోర శ్రమ, కరాటే,కుంగ్ ఫూ ప్రపంచంలో నూతన ఒరవడులు సృష్టించాయి. ఆయన నుంచి స్ఫూర్తి పొందుతూ తరం తర్వాత తరానికి ఈ యుద్ధకళను పరిచయం చేయడమే మా లక్ష్యం” అని అన్నారు.విద్యార్థుల ఉత్సాహం, బ్రూస్ లీపై వారికున్న గౌరవం ఈ వేడుకలను మరింత ప్రత్యేకంగా మార్చాయి. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని యువతకు బ్రూస్ లీ జీవితం నుండి స్ఫూర్తి పొందేలా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం బ్రూస్ లీ విలువలను గుర్తు చేస్తూ, ఆయన అందించిన ప్రేరణకు ఒక నివాళిగా నిలిచింది.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక





# భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతంగా చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:** భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతంగా చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి చెరువులో చేపట్టిన పూడికతీత పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనులకు సంబంధించిన వివరాలను సాగునీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. పూడికతీత పనులకు సంబంధించి సాగునీటి పారుదల, రెవెన్యూ, కుడా, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్లు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనులకు సంబంధించి సర్వే చేసి దేనికి ఎంత ఖర్చవుతుందనే వాస్తవ అంచనాలను తయారు చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పూడిక తీసిన మట్టిని డంపింగ్ చేసేందుకు స్థలాలను గుర్తించాలని ఆర్డీవోలను ఆదేశించారు. చెరువు మట్టి కావాలని దరఖాస్తు చేసుకున్న ప్రజలతో అధికారులు సమావేశం నిర్వహించాలన్నారు.

ఈ సందర్భంగా కుడా అధికారులు మూడు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తీసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించగా కలెక్టర్ ఆమోదం తెలిపారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ సీఈ అశోక్ కుమార్, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ సీతారాం, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టంపై ప్రభుత్వం భరోసా కల్పించాలి

- **బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంయుక్త కార్యదర్శి**

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:** సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టంపై మరింత భరోసా కల్పించాలని,ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన బత్తుల మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు.బుధవారం నగరంలోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి మహేష్ గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ, "ఆర్టీఐ చట్టం కాలక్రమేణా నిర్లక్ష్యం చెందబడుతోంది. ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించడంలో జాప్యం చేస్తోంది. ఇది ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత లేకపోవడాన్ని స్పష్టం చేస్తోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం పౌరసమాచార అధికారులతో ప్రత్యేక కమిషన్ కోర్టులను ఏర్పాటు చేయాలని, దరఖాస్తుదారుల సమాచార అవసరాలు 30 రోజుల్లో పూర్తిచేయాలని సూచించారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు జవాబుదారీతనాన్ని పెంపొందించాలని, సామాన్యులు అడిగిన సమాచారాన్ని నిర్దేశిత కాలవ్యవధిలో అందించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు గంగా ప్రియ రెడ్డి, లక్ష్మీ ప్రియ యాదగిరి గౌడ్, వి. దయాకర్ రెడ్డి, జి. కుమార్ యాదవ్, లగ్గొని శ్రీనివాస్ గౌడ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారిని తెలంగాణ కేడర్ 2023 మరియు 2024 బ్యాచ్‌ల ట్రైనీ ఐపీఎస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం గారి నివాసంలో జరిగిన భేటీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారు కూడా ఉన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం గారి నివాసంలో జరిగిన భేటీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి గారు, ఆర్పీవో స్నేహజ గారితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికల పట్ల ఇజ్రాయెల్ రాయబారి గారు ఆసక్తి కనబరిచారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై మరోసారి హైడ్రా ఫోకస్ ..

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

నగరంలోని పలు కీలక చెరువులను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ బాచుపల్లిలోని ఎర్రకుంట చెరువును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని పునరుద్దరణ చర్యలు మొదలుపెట్టనున్నట్లు వెల్లడి తుర్కచెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ తక్షణమే వాటిని తొలగించేందుకు కార్యాచరణ చెరువుల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా మరోసారి దృష్టి పెట్టింది. తక్షణమే వాటిని తొలగించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఈ మేరకు నగరంలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేసి పలు చెరువులను సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్థానికుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. చెరువుల వద్ద ఆక్రమణలను తొలగించి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగించేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బాచుపల్లిలోని ఎర్రకుంట చెరువును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని పునరుద్దరణ చర్యలు మొదలుపెట్టనున్నట్లు రంగనాథ్ తెలిపారు.

హైడ్రా కమిషనర్ రంగనాథ్ సుడిగాలి పర్యటన : చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణ కోసం హైడ్రా ఏర్పాటు పట్ల హైకోర్టు సానుకూలత వ్యక్తం చేసిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ నగరంలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతూ అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెట్టించిన హైడ్రా నీటి వనరుల పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతోంది.ఈ క్రమంలో ఇప్పటికే 27 చోట్ల అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా కొన్ని రోజులపాటు కూల్చివేతలకు దూరంగా ఉంది. ఈ సమయంలో మేధావులు, విశ్రాంత ఇంజినీర్లు, న్యాయ నిపుణులు, పర్యావరణ ప్రముఖులతో సుదీర్ఘ సమావేశాలు నిర్వహించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెరువుల పునరుద్దరణపై ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు.తదుపరి కార్యచరణ మొదలుపెట్టిన హైడ్రా : ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా బాచుపల్లిలోని ఎర్రకుంట చెరువును పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకున్నారు. ఆ చెరువులోని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి వ్యర్థాలను తొలగించిన హైడ్రా అక్కడ తదుపరి కార్యాచరణను మొదలుపెట్టింది. ఆ ప్రాంతాన్ని రంగనాథ్ మరోసారి సందర్శించి అక్కడ చేయాల్సిన అభివృద్ధిపై స్థానికులు, అధికారులతో చర్చించారు. అలాగే స్థానికుల ఆహ్వానం మేరకు బండారి లేఔట్‌ను సందర్శించిన రంగనాథ్ సమీపంలోని తుర్కచెరువును పరిశీలించారు. చెరువులో ఆక్రమణలతోపాటు కలుషితనీరు కలుస్తుందని ఫిర్యాదు చేశారు.

చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన రంగనాథ్ తుర్కచెరువు అభివృద్ధి కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తామని తెలిపారు. మాదాపూర్ లోని మేడి కుంట చెరువు, ఈదులకుంట, నార్సింగ్ లోని నెక్నాంపూర్ చెరువు, తెల్లాపూర్ లోని వనం చెరువు, చెల్లికుంట, మేళ్ల చెరువులను పరిశీలించి స్థానికులు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. రెవెన్యూ అధికారులతో కలిసి ఈదులకుంట చెరువును సందర్శించారు.

విలేజ్ మ్యాప్‌ను పరిశీలించారు. ఖానామెట్ సర్వే నెంబర్ 7లో 6 ఎకరాల 5 గుంటల విస్తీర్ణంలో ఉన్న చెరువులో ఓ స్థిరాస్తి సంస్థ భవన వ్యర్థాలతో పూడ్చేస్తుందని సీపీఎం నాయకులు పలుమార్లు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా విలేజ్ మ్యాప్‌ను పరిశీలించిన రంగనాథ్ రెవెన్యూ అధికారుల వద్ద ఉన్న డాక్యుమెంట్లను కూడా పరిశీలిస్తానని తెలిపారు.ఈదులకుంట ఆక్రమణలు తక్షణమే తొలగిస్తాం : ఈదులకుంట చెరువు ఏ మండలం పరిధిలోకి వస్తుంది? ఓవర్ ల్యాపింగ్ ఎలా అయింది? గతంలో చేసిన సర్వే వివరాలు ఏంటి? రికార్డులు ఎక్కడున్నాయంటూ కూకట్ పల్లి, శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. గతంలో సర్వే చేసిన రిపోర్టులను పునఃపరిశీలించారు. ఈదులకుంట చెరువు ఆక్రమణలను తక్షణమే తొలగిస్తామని, ఆ చెరువు పునరుద్దరణకు అన్ని చర్యలు చేపడతామని స్థానికులకు హామీ ఇచ్చారు. నగర పరిధిలో అత్యధికంగా శేరిలింగంపల్లి మండలంలోనే చెరువులు కబ్జాలకు గురైనట్లు రంగనాథ్ అభిప్రాయపడ్డారు.ఫిర్యాదుల వెల్లువ : క్షేత్రస్థాయి పర్యటనలో రంగనాథ్‌కు స్థానికుల నుంచి రకరకాల ఫిర్యాదులు వెల్లువెత్తాయి. చెరువుల సుందరీకరణ పేరుతో కట్టల చుట్టూ నిర్మించి బఫర్ జోన్ ప్రాంతాలను కబ్జా చేస్తున్నారని, గేటెడ్ కమ్యూనిటీల నుంచి మురుగు చేరి చెరువులు కలుషితం అవుతున్నాయని స్థానికులు వివరించారు. ప్రతి చెరువును కాపాడేందుకు హైడ్రా కృషి చేస్తుందని, చెరువులు కబ్జా కాకుండా చూస్తామని రంగనాథ్ స్థానికులకు హామీ ఇచ్చారు. చెరువుల పూర్తి వివరాలు సేకరించి కబ్జా కాకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.మరోవైపు ఖాజాగూడలోని భగీరథమ్మ చెరువు అన్యక్రాంతంపై హైడ్రా అధికారులు రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సంధ్యా కన్వెన్షన్ యజమాని శ్రీధర్ రావు చెరువు బఫర్ జోన్‌లో మట్టివేసి పూడ్చివేశారని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రాయదుర్గం పోలీసులు అతనిపై కేసు నమోదు చేశారు.





# హైదరాబాద్ మెట్రో ప్రయాణీకులకు బిగ్ అప్డేట్..

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

హైదరాబాద్ మెట్రో కీలక ప్రకటన చేసింది. మెట్రో విస్తరణ లో వేగంగా అడుగులు పడుతున్నాయి. రెండో దశ విస్తరణలో భూగర్భ మెట్రోకు నిర్ణయించింది. మెట్రో విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డతో మెట్రో అధికారులు చర్చించారు. రెండో దశలో 6 కారిడార్లతో 116.4 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేసారు. ప్రస్తుతం 5 కారిడార్లకు డీపీఆర్ సిద్ధం అయింది. దీంతో, పాతబస్తీని కలుపుతూ మెట్రో అందుబాటులోకి తెచ్చేందుకు రంగం సిద్ధం అవుతోంది.మెట్రో రెండో దశ పైన స్పష్టత వచ్చింది. ఆరు కారిడార్లతో 116.4 కి.మీ మేర ప్రణాళికలు సిద్దం అయ్యాయి. అయిదు కారిడార్ల లో నాగోల్‌శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, రాయదుర్గ్‌కోకాపేట్, ఎంజీబీఎస్‌చంద్రాయణగుట్ట, మియాపూర్‌పటాన్‌చెరు, ఎల్‌బీనగర్‌హయత్‌నగర్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అదే విధంగా మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు అవకాశం ఉన్న చోట డబుల్ డెక్కర్ నిర్మించాలని ప్రతిపాదన చేసారు. ఎయిర్‌పోర్టు సమీపంలో 1.06 కి.మీ. మేర అండర్ గ్రౌండ్ మార్గం నిర్మించనున్నారు. తొలుత నాగోలు నుంచి ఏయిర్ పోర్టు వరకు 24 స్టేషన్ల నిర్మాణం ప్రతిపాదనలు చేయగా.. ఇప్పుడు నాలుగు స్టేషన్లు తగ్గించి 20 నిర్మించాలని తాజాగా నిర్ణయం తీసుకున్నారు.రెండో దశ మెట్రో కోసం పాతబస్తీలో 1100 ఆస్తులు సేకరించాలని గుర్తించారు. ఇందు కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు ప్రతీ కిలో మీటరుకు రూ 318 కోట్ల ఖర్చు అవుతుందని తేల్చారు.



# చీరలు కట్టుకుని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దివ్యాంగుల ఝలక్!

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం అందించిన మహాలక్ష్మి పథకం రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు ఇబ్బందిని కలగజేస్తోంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందించడంతో గతంతో పోలిస్తే ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఉచిత బస్సు కారణంగా మహిళలు ఎక్కువ సంఖ్యలో బస్సులలో ప్రయాణాలు చేస్తుంటే రద్దీ పెరగడం మాత్రమే కాకుండా ఈ బస్సులలో ప్రయాణాలు చేసే దివ్యాంగులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది.దివ్యాంగుల వినూత్న నిరసన ఇక ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం కోసం దివ్యాంగులు తాజాగా ఒక వినూత్న నిరసన చేపట్టారు. చీరలు కట్టుకుని ఆర్టీసీ బస్సులు ఎక్కి రేవంత్ ప్రభుత్వం అందించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రశ్నించారు. ఆర్టీసీ బస్సులలో తమకు ఉచిత ప్రయాణం కల్పించాలని, ప్రత్యేక సీట్లు కేటాయించి తమకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కలిగించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లాలోని దివ్యాంగులు వినూత్న నిరసన తెలియజేశారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో 30 లక్షల మంది దివ్యాంగులకు ఇబ్బంది వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో కొందరు దివ్యాంగులు చీరలు కట్టుకొని ఆర్టిసి బస్సు ఎక్కి నిరసన తెలియజేశారు. ఆర్టీసీ బస్సులలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 లక్షల మంది దివ్యాంగులు ఆర్టీసీ బస్సు ఎక్కాలంటేనే ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి స్పెషల్ రిక్వెస్ ఆర్టీసీ బస్సులలో దివ్యాంగుల కోసం కేటాయించిన సీట్లలో కూడా మహిళలే కూర్చుంటున్నారని, దివ్యాంగుల కోసం ప్రతి బస్సులో మూడు సీట్లు కేటాయించాలని వారు కోరారు. దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో వారు కాక ఎవరైనా కూర్చుంటే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదా తమకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని వారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లను విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీ బస్సులలో నరకం చూస్తున్నామన్న దివ్యాంగులు ఆర్టీసీ బస్సులు అందరికోసం ఏర్పాటు చేయబడ్డాయి అని, కానీ కేవలం మహిళలకే అన్నట్టు పరిస్థితి మారిందని దివ్యాంగులు లబోదిబోమంటున్నారు. దివ్యాంగుల కోసం కేటాయించిన సీట్లను సైతం మహిళలు కబ్జా చేస్తున్నారని, దీంతో దివ్యాంగులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలంటే నరకాన్ని చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

దివ్యాంగుల డిమాండ్ ఇదే ఇప్పటికైనా ప్రభుత్వం దివ్యాంగుల గోడు అర్థం చేసుకొని తమకు ఇబ్బంది కలగకుండా చూడాలని, ఆర్టిసి బస్సులలో మూడు లేదా నాలుగు సీట్లను దివ్యాంగుల కోసం కేటాయించి, అందులో వారు మాత్రమే కూర్చునేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి నిర్వహణకు పిలుపు

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్, ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి.ఈ సందర్భంగా ఖిలా వరంగల్ మండల కేంద్రంలోని రంగశాయిపేట, శంభునిపేట జంక్షన్ వద్ద గోడపోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. నేడు నిర్వహించే పూలే వర్ధంతి కార్యక్రమాలను కులాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా జరపాలని ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు కోరుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహాత్మ పూలే సిద్ధాంతాలు, సమాజానికి ఆయన అందించిన సేవలు కొత్త తరాలకు చేరువ కావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్, విద్యార్థి ఉద్యమ నేత కే యూ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గద్దల కుమారస్వామి, బీఆర్ఎస్ రైతుబంధు మండల అధ్యక్షుడు తరగల ప్రసాద్, ఎం ట్వంటీ వన్ నాయకులు మైదం సంజీవ, నీలం సంజీవ, ట్రేడ్ యూనియన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
తెలుగు దిన పత్రిక
గురువారం 28 –11–2024



# గ్యాప్ ఇవ్వకుండా 'పుష్ప' ప్రమోషన్స్



ప్రస్తుతం దేశమంతటా 'పుష్ప 2' మేనియా నడుస్తోంది. ఇటీవలే రిలీజ్ అయిన ట్రైలర్ ఈ సినిమాపై భారీగానే అంచనాలు పెంచేసింది. అంతేకాకుండా తాజాగా విడుదలైన 'కిసిక్' సాంగ్‌తో ఎక్కడ చూసిన పుష్ప పేరే వినిపిస్తోంది. దీనికి తగ్గట్లుగానే మూవీ టీమ్ కూడా ప్రమోషనల్ ఈవెంట్స్ లో యాక్టివ్‌గా పాల్గొంటూ సందడి చేస్తోంది. తాజాగా చెన్నైలో జరిగిన ఈవెంట్ గురించి అయితే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బన్నీ తన తమిళ స్పీచ్‌తో అక్కడివారి ఫిదా చేశారు. దీంతో తమిళనాట కూడా ఈ సినిమా కోసం ఫ్యాన్స్ బాగానే ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా, బన్నీ తన టీమ్‌తో పాటు మిగతా ప్రమోషనల్ ఈవెంట్స్‌లో బిజీ బిజీగా ఉన్నారు. బుధవారం కొచ్చి వేదికగా ఏర్పాటు చేసిన స్పెషల్ ఈవెంట్‌లో అభిమానులు, మీడియాతో సమావేశం కానున్నారు. దీంతో పాటు గురువారం గోవాలో జరుగుతున్న 55వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల ముగింపు వేడుకకు అల్లు అర్జున్ హాజరుకానున్నారట. రష్మికతో కలిసి అక్కడి రెడ్ కార్పెట్‌పై మెరవనున్నారట. ఇలా గ్యాప్ ఇవ్వకుండా అన్నీ ఈవెంట్లకు వెళ్లి బన్నీ తమ మూవీని ప్రమోట్ చేయడం ఫ్యాన్స్ లో జోష్ పెంచుతోంది. ఇక ఇదే ఎనర్జీతో నవంబర్ 29న ముంబయి ఈవెంట్‌ని, నవంబర్ 30న బెంగళూరుకు వెళ్లనున్నారు అల్లు అర్జున్.

# మాళవిక మోహనన్ గెలాక్సీ హొయలు



టాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ మాళవిక మోహనన్ తన గ్లామర్‌తో నెట్టింట హీట్ పెంచేస్తోంది. ఇటీవల సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఫోటోలు అభిమానులను మంత్రముగ్ధుల్ని చేశయు. వింటేజ్ స్టైల్ డ్రెస్‌లో కనిపించిన మాళవిక మరింత ఆకర్షణీయంగా మెరిసింది. ఈ లుక్స్‌లో ఆమె హుందాతనాన్ని, హాట్‌నెస్‌ను మేళవించి ప్రెజెంట్ చేసింది.తాజా ఫోటోల్లో ఆమె నలుపు, వింటేజ్ జాకెట్ కాంబినేషన్‌లో అదిరిపోయే లుక్స్ ఇచ్చింది. ఆమె చేతికి అందంగా మెరిసే వింటేజ్ రింగ్, చెవులకు ప్రత్యేకమైన హంగు తీసుకువచ్చే జంకి ఈలిగెంట్ లుక్‌ను పెంచాయి. మాళవిక తన ఎద అందాలను హైలైట్ చేస్తూ స్టైల్‌ని ప్రెజెంట్ చేసింది. ఈ ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి స్పందనను పొందాయి. కామెంట్స్‌లో నెటిజన్లు ఆమె అందాన్ని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.మాళవిక మోహనన్ మొదట మలయాళ చిత్రంతో సిల్వర్ స్క్రీన్ పై అడుగుపెట్టింది. ఆమె తొలి చిత్రమే తన కెరీర్‌కు మంచి శుభారంభం ఇచ్చింది. ఆ తరువాత 'మారి 2', 'మాస్టర్' వంటి సినిమాల్లో నటిస్తూ దక్షిణాది పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించింది. కాగా ఆమె నటించిన 'బియాండ్ ది క్లౌడ్స్' అనే హిందీ సినిమా కూడా మంచి పేరు తెచ్చిపెట్టింది.ప్రస్తుతం మాళవిక పాన్ ఇండియా సినిమాల్లో అవకాశాలను అందుకుంటోంది. ప్రభాస్‌తో కలిసి 'రాజా సాబ్' సినిమాలో నటిస్తూ బిజీగా ఉంది. అలాగే, కార్తీ సరసన సర్దార్ 2లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ రెండు ప్రాజెక్ట్‌లు ఆమె కెరీర్‌ను మరింత ముందుకు తీసుకెళ్తాయని అంచనా.

## sports స్పోర్ట్స్

# చెస్ ఛాంపియన్‌షిప్‌లో గుకేశ్ సంచలనం



ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఆటగాడు చెన్నైకి చెందిన 18 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ డి.గుకేశ్ చరిత్ర సృష్టించాడు. ట్రోఫీ గెలుచుకునే లక్ష్యం దిశగా కీలక ముందడుగు వేశాడు. బుధవారం జరిగిన మూడో రౌండ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌ను ఓడించాడు. చైనా ఆటగాడు డింగ్ లిరెన్‌పై గుకేశ్ తొలిసారి విజయం సాధించాడు. ఈ గెలుపుతో కీలక మైలురాయి అందుకున్నాడు. ఛాంపియన్‌షిప్‌లో మూడు గేమ్‌ల తర్వాత ఇద్దరి స్కోరు 1.5 పాయింట్లతో సమయం అయింది.తొలి గేమ్‌లో ఓడిపోయిన తర్వాత, గుకేశ్ అద్భుతంగా పుంజుకున్నాడు. తెల్ల పావులతో ఆడుతూ డింగ్ లిరెన్‌కి టైమ్ మేనేజ్‌మెంట్‌లో ఎదురైన సమస్యలను సద్వినియోగం చేసుకున్నాడు. 13వ ఎత్తు వేసే సరికి గుకేశ్ కేవలం నాలుగు నిమిషాలు మాత్రమే ఉపయోగించాడు. ఈ ఎత్తులకు లిరెన్ దాదాపు గంటకు పైగా సమయం తీసుకున్నాడు.మ్యాచ్‌లో 120 నిమిషాల్లో 40 ఎత్తులు వేయాల్సి ఉంటుంది. ప్రారంభంలోనే డింగ్ చాలా సమయం తీసుకున్నాడు. దీంతో క్లిష్టమైన మిడిల్-గేమ్ పొజిషన్‌లో తీవ్ర ఒత్తిడికి లోనయ్యాడు. గుకేశ్ వేగంగా, కచ్చితమైన ఎత్తులు వేస్తూ తన ప్రత్యర్థిపై మరింత ఒత్తిడి పెంచాడు. చివరికి డింగ్ కేవలం రెండు నిమిషాల్లో తొమ్మిది ఎత్తులు వేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయంలో గుకేశ్ మరింత వ్యూహాత్మక ఎత్తులతో ఇబ్బందులు సృష్టించాడు. డింగ్ తన 37వ ఎత్తులో సమయం మించిపోయాడు. దీంతో భారత గ్రాండ్‌మాస్టర్ విజయం అందుకున్నాడు.గుకేశ్ స్పందనగేమ్ అనంతరం గుకేశ్ విలేకరుల సమావేశంలో మాట్లాడాడు."చాలా గొప్పగా అనిపిస్తోంది. గత రెండు రోజులుగా నేను ఆడిన ఆటపై సంతోషంగా ఉన్నాను. ఈరోజు నా ఆట మరింత మెరుగ్గా ఉంది. నేను బోర్డ్ వద్ద మంచి అనుభూతి పొందాను, నా ప్రత్యర్థిని ఓడింగలిగాను. ఇలాంటి విజయాలు సాధించడం ఎల్లప్పుడూ బాగుంటుంది." అని చెప్పాడు.

# ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో భారత ప్లేయర్ల జోరు



ఐసీసీ తాజాగా విడుదల చేసిన ఐసీసీ టెస్టు ర్యాంకుల్లో టీమ్‌ఇండియా ప్లేయర్లు రాణించారు. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో అత్యద్భుత పెర్ఫామెన్స్‌తో ఈ ర్యాంకింగ్స్ లో దూసుకెళ్లారు. మ్యాచ్ ముందు వరకు టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఒకటి నుంచి మూడో స్థానంలో పడిపోయాడు. ఇప్పుడు ఆసీస్‌పై అద్భుత ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచి, మళ్లీ ఐసీసీ ర్యాంకుల్లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం బుమ్రా 883 పాయింట్లతో తొలి స్థానాన్ని కైవసం చేసుకోగా, కగిసో రబాడ (872), జోష్ హేజిల్‌వుడ్ (860) తర్వాతి స్థానాలను సొంతం చేసుకున్నారు. ఇక రవిచంద్రన్ అశ్విన్ (807) ఒక స్థానం మెరుగుపర్చుకుని నాలుగో స్థానానికి దూసుకొచ్చాడు. రవీంద్ర జడేజా ఏడో స్థానంలో నిలిచాడు.9 స్థానాలు ఎగబాకిన రన్నింగ్ మెషిన్

ఇదిలా ఉండగా, ఆస్ట్రేలియాపై వరుస సెంచరీలు బాదిన యంగ్ క్రికెటర్ యశస్వి జైస్వాల్, విరాట్కోహ్లీ తమ ర్యాంకులను క్రమంగా మెరుగుపర్చుకున్నారు. 825 పాయింట్లతో జైస్వాల్ రెండు ర్యాంకులు పైకి వచ్చి రెండో స్థానాన్ని సాధించగా, 903 పాయింట్లతో ఇంగ్లాండ్ ప్లేయర్ జో రూట్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.ఇక రిషభ్ పంత్ (736) ఆరో స్థానానికి పరిమితమవ్వగా, రన్నింగ్ మెషిన్ విరాట్ కోహ్లీ 689 పాయింట్లతో ఏకంగా 9 స్థానాలకు ఎగబాకాడు. ప్రస్తుతం 13వ ర్యాంకులో ఉన్నాడు. ఇక గాయం కారణంగా తొలి టెస్టుకు దూరమైన శుభ్‌మన్ గిల్ 17వ స్థానంలో ఉన్నాడు.

తొలి రెండు స్థానాలూ మనవే :ఇదిలా ఉండగా, టెస్టుల్లో అత్యుత్తమ ఆల్‌రౌండర్లుగా టీమ్‌ఇండియా స్టార్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ కొనసాగుతున్నారు. 423 పాయింట్లతో జడేజా, 290 పాయింట్లతో అశ్విన్ తొలి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. ఇక టాప్ -10లో భారత్ నుంచి అక్షర్ పటేల్ (239) కూడా ఉన్నాడు. ప్రస్తుతం అతడు ఏడో స్థానంలో కొనసాగుతున్నాడు.ఇక వన్డే బ్యాటింగ్ ర్యాంకుల్లో టాప్-5లోనే మన భారత జట్టు నుంచి నుంచి ముగ్గురు ఉన్నారు. పాకిస్థాన్ ప్లేయర్ బాబర్ అజామ్ (809) అగ్రస్థానంలో ఉండగా, ఆ తర్వాతి స్థానాల్లో రోహిత్ శర్మ (765), శుభ్‌మన్ గిల్ (763), విరాట్ కోహ్లీ (746) ఉన్నారు.



EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151."PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,"CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in